# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 05, జూన్ 2024 | 16 పేజీలు




## జిల్లా అభివృద్ధి పనులపై కలెక్టర్ ఫోకస్

- సారంగపల్లి కేంద్రీయ విశ్వవిద్యాలయం కొరకు స్థల పరిశీలన
- సమీకృత గురుకులాల విద్యాసంస్థల ఏర్పాటుకు స్థల పరిశీలన
- ఇంచర్లలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కి స్థల పరిశీలన
- గట్టమ్మ దగ్గర ఏకో పార్కు పనుల పరిశీలన

౧ పేజిలో





జిల్లా ఎస్పీ డా॥ శబరీష్, ఐ.పి.ఎస్

2 లో..

## మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దు

**ములుగు క్రైమ్,ప్రభాతవార్త :** ములుగు జిల్లా పరిధిలో గల ములుగు, వెంకటాపూర్,పస్రా తాడ్వాయి, ఏటూరు నాగారం,పేరూరు,మంగపేట,వెంకటాపురం మండలాలలో గల గొత్తి కోయ గూడాలను జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ స్టేషన్ అధికారులు తమ సిబ్బందితో కలిసి గొత్తికోయ గుంపుల్లో పర్యటించారు. ఆదివాసీ ప్రజలు ఏజెన్సీ ప్రాంతాలలో దట్టమైన అడవులో నివసిస్తు న్నందున వారికి విద్య వైద్యం విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు అందించాలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ దృష్టి సారించారు. జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలిస్తూ ప్రతి ఒక్కరూ గుత్తి కోయ గూడాలను సందర్శించాలని ప్రభుత్వం ద్వారా అందే సత్ప ప్రయోజనాలను వారికి తెలియ జేయాలని, పిల్లలను చదివించే దిశగా వారిని ప్రోత్సహించాలని ప్రస్తుత వర్షా కాలంలో విషజ్వరాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాని గర్భిణీ స్త్రీల యొక్క జాబితాను సేకరించాలని అనుకోని విధంగా వరదలు సంభవిస్తే ముం దస్తు చర్యల్లో భాగంగా వారిని దావ ఖానా లకు తరిలించే విధంగా సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

**- ఎస్పీ ఆదేశాల మేరకు గొత్తికోయ గుంపులలో పర్యంటించిన పోలీస్ బృందాలు -**

వెంకటాపూర్ పరిధిలోగల నందిపాడు, రోలుబండ తొర్ర చింతలపాడు బండ్లపహాడ్ గుంపులను ఎస్.ఐ. సతీష్, పోలీస్ స్టేషన్ పరిధిలో గల మచ్చాపూర్, బూడిదగడ్డ, టేకుల గుంపు, దేవుని గుట్ట, కన్నాయి గుంపు, జూరుడుబండ,పందిరిదొన గుత్తికోయ గుంపులను పస్రా ఎస్ఐ కమలాకర్,శ్రీ సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలో గల ముసలమ్మ పెంట, కొండపర్తి, జలగలంచ, తక్కల్లగూడెం గుత్తికోయ గుంపును ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,ఏటూరు నాగారం పరిధిలోగల చింతలపాడు, దొడ్ల కొత్తూరు, చింతలమూరి,కొండాయిపూల కొమ్మ గుత్తికోయ గుంపులను ఎస్సై తాజుద్దీన్, పేరు పరిధిలో గల టేకులగూడెం, కిష్టారం, కడేకల్, మావోయిస్ట్ ప్రభావిత గ్రామాలను ఎస్సై కృష్ణ ప్రసాద్, వాజేడు పరిధిలో గల చింతూరు,బిజినేపల్లి, కోయ వలపురం, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల ఎస్ఐ





2 లో..

## సిండికేట్ మందు దందా

- బ్రాందీ షాపుల్లో బీర్లు నిల్... బెల్ట్ షాప్‌లో ఫుల్
- జోరుగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు
- అధిక ధరలకు అమ్ముతున్నా ప్రేక్షక పాత్రలో అధికారులు
- మాముళ్ల మత్తులో ఎక్సైజ్, పోలీస్ శాఖ

**భూపాలపల్లి, ప్రభాతవార్త** మందు ప్రియులను సిండికేట్ దందా నిండా ముంచు తున్నది. నిభందనల ప్రకారం పని చేయాల్సిన వైన్స్ సమయానికి కన్నా ముందుకు మూసి వేసి అట్టి సరుకులను బెల్ట్ షాపులకు తరలిస్తుండటంతో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్నా సంబందిత శాఖ మాత్రం ప్రేక్షక పాత్ర పోషి స్తుందనే ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయి. వైన్స్‌లో మాత్రం ఎంఆర్‌పి ధరలకు మాత్రమే విక్రయించటం వలన ఎటువంటి లాభం లేదనే కారణంతో మద్యం వ్యాపారులు బెల్ట్ షాపులకు మద్యంను అమ్మి సొమ్ము చేసుకుంటుండగా, బెల్ట్ షాపు వారు సైతం వారు కొనుగోలు చేసిన ధరకు అదనంగా అమ్మకాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లుపెడుతున్నారు. ఈ విధంగా సిండికేట్‌కు తెరలేపి మద్యంను అక్రమ మార్గంలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున బాహటంగా బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా అదనపు రేట్లతో విక్రయాలు చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. మాకేంటి నెలసరి మాముళ్లు వస్తున్నాయంటూ ప్రేక్షక పాత్ర పోషించటం గమనార్హం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతున్న అక్రమ సిండికేట్, బెల్ట్ షాపుల విక్రయాలపై మద్యం ప్రియులు కన్నేర్ర చేస్తున్నారు.



## మా గోడు ఎవరికి పట్టింపు లేదా ?

- చెరువులను తలపిస్తున్న రోడ్డు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- సంవత్సరాలు గడిచినా పూర్తికాని రోడ్డు వెడల్పు పనులు
- పాలకవర్గం లోపమా? అధికారుల నిర్లక్ష్యమా?

**మహబూబాబాద్, ప్రభాతవార్త** మున్సిపాలిటి నడిబొడ్డున నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాకకు వెళ్లే రోడ్డు వెడల్పు పనులను మొదలు పెట్టి

2 లో..



## అంతా 'ప్రత్యేక'మే

- ఇప్పటికే జీపీల్లో స్పెషలాఫీసర్లు
- తాజాగా మండల, జడ్పీ పాలకవర్గాలకు తెర
- 'స్పెషల్' పాలనకు రంగం సిద్ధం
- మండలాకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు
- ఎన్నికలు నిర్వహించే వరకు అధికారులే..
- నిధులు లేక అసంతృప్తితో పదవి దిగిపోతున్న సభ్యులు

వివరాలు 2 లో..

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ పాలకవర్గ పదవీకాలం గురువారం ముగియనుండటంతో శుక్రవారం ప్రత్యేకాధికారి పాలన మొదలు కానుంది. ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక పాలన వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్‌లు ఏర్పడినప్పటి నుంచి ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో పాలన సాగడం ఇది ఆరోసారి. మరో పక్క మండల పరిషత్‌లలో పాలకవర్గ పదవీ కాలం బుధవారం ముగియడంతో అక్కడ మండల ప్రత్యేక

# మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దు

మొదటి పేజి తరువాయి

హరీష్,వెంకటాపురం పరిధిలో గల సీతారాంపురం, ముత్తారం, కలిపాక,రాజుపల్లి ప్రాంతాలను ఎస్ఐ తిరుపతి జిల్లాలో గల మారుమూల గొత్తికోయా గూడాలను, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను స్థానిక ఎస్ఐ, సిఐలు సందర్శించి వారికి పలు అంశాలపై అవగాహన కల్పించారు.మావోయిస్ట్ ల ఆచూకీ తెలిపిన వారికి నగదు బహుమతి అందిస్తామంటూ గోడప్రతులను అంటించడం జరిగింది.

**- గొత్తికోయ గుంపు ప్రజలకు సూచనలు చేసిన ఎస్పీ -**

ఆదివాసి ప్రజలు ఎవరూ కూడా అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దనికొత్తవ్యక్తులు తమ గూడాలలో సంచరిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు



అత్యంత గోప్యంగా ఉంచబడతాయి అంతేకాక వారికి పెద్దమొత్తంలో నగదు బహుమతి అందచేస్తామని తెలియచేసారు.

# అంతా 'ప్రత్యేక'మే

మొదటి పేజి తరువాయి

అధికారుల పాలన గురువారం నుంచి ప్రారంభం కానుంది. దీంతో ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కలెక్టర్లు మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

**బీసీ గణన నేపథ్యంలో..**

వరంగల్ జిల్లాలో 16 మంది జడ్పీటీసీలు, 16 మంది ఎంపీపీలు, 178 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వీరి పాలకవర్గం పదవీ కాలం ముగియనుండడంతో జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిం చారు. ఆది నుంచి ఇదే ఆనవాయితీగా వస్తోంది. పాలవర్గానికి ఉండే అధికాలన్నీ ప్రత్యేక అధికారికి ఉంటాయి. వచ్చిన నిధుల కేటాయింపు, పనుల ఎంపిక తదితర వ్యవహారాలన్నీ ఆయనే చూడాల్సి ఉంటుంది. జడ్పీ



కార్యాలయంతో పాటు జడ్పీ పరిధిలోని వచ్చే మండల పరిషత్ కార్యాలయాలు, జడ్పీ పాఠశాలలను పర్యవేక్షిస్తారు. బీసీ గణన నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేశారని ప్రచారం జరుగుతోంది. ఇదే తరహాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కాగా, 1959 నవంబర్ 29న జడ్పీలో పాలకవర్గం తొలిసారి కొలువు దీరింది. అప్పటి నుంచి జడ్పీ చైర్మన్ పాలన మొదలైంది. ఆ తర్వాత ఎన్నికల జాప్యం వల్ల ప్రత్యేక అధికారి పాలన అనివార్యమైంది. తొలిసారి 1976లో ప్రత్యేక అధికారి పాలన విధానాన్ని అమలు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారిగా నియమించి పాలన కొనసాగించారు.

మండల ప్రత్యే అధికారులకు అధికారాలు (బాక్స్ ఐటం)

మండల పరిషత్‌లలోని ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో జిల్లాస్థాయి హోదా కలిగిన అధికారులకు ఆయా మండలాల్లో ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఎంపీపీకి ఉన్న అధికారాలే వారికి కల్పించారు. ఎంపీడీఓతో సమన్వయం చేసుకుంటూ వీరు పని చేస్తారు. పనుల ఎంపిక, ప్రణాళిక తయారు, వివిధ మండల శాఖల సమీక్ష, పంచాయతీల పర్యవేక్షణ వంటి అన్ని అధికారులు వీరికి ఉంటాయి. జిల్లాలోని 13 మండలాల్లో నియమించిన ప్రత్యేక అధికారులు గురువారం బాధ్యతలు స్వీకరించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.



**నిధులు, పనుల్లేకుండానే..**

ప్రస్తుత జడ్పీ సభ్యులకు పాలనపరంగా అంతగా కలిసిరాలేదనే చెప్పవచ్చు. రెండేళ్ల సమయంలో కరోనాతోనే గడిచిపోయింది. మూడేళ్ల పాటు పాలన చేపట్టినప్పటికీ జడ్పీకి అరకొరగానే నిధులు అందాయి. నాలుగేళ్ల పాటు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాగా, రెండు సార్లు మాత్రమే రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. వచ్చిన అరకొర నిధులతో జిల్లాలో పనులు చేపట్టారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ చేపట్టిన గత ప్రభుత్వం జిల్లా పరిషత్‌కు నిధుల కేటాయింపు తగ్గించింది. ఫలితంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించే అవకాశం లేకుండా పోయిందనే అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. కాగా, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక జడ్పీటీసీకి ఏటా రూ. కోటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడంతోపాటు జనరల్ ఫండ్ కూడా వచ్చేవి. గడిచిన పదేళ్లలో మాత్రం ఒక్కో జడ్పీటీసీకి

**గౌరవం దక్కకపోయే..(బాక్స్ ఐటం)**

గ్రామ పంచాయతీల్లో తమకు కుర్చీ ఏర్పాటు చేయాలని ఎంతో కాలంగా పోరాడుతున్న ఎంపీటీసీలకు కల నెరవేరకుండానే పదవీకాలం ముగిసిపోయింది. కనీసం ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు వస్తే అభివృద్ధి చేపట్టి ప్రజల మన్ననలను పొందాలనుకున్నా.. అదీ కూడా లేదు. ఆశించిన నిధులు రాకపోవడంతో వారంతా అసంతృప్తితోనే వెళ్లిపోవాల్సి వస్తోంది.

రూ.కోటి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

| మండలం | ప్రతేకాధికారి | శాఖ |
|---|---|---|
| గీసుగొండ | సురేష్ | ఎస్సీ కార్పొరేషన్ ఈడీ |
| దుగ్గొండి | ఆర్.శ్రీనివాస్‌రావు | జిల్లా ఉద్యానశాఖ |
| నల్లబెల్లి | గోవిందరాజన్ | సీపీఓ |
| నర్సంపేట్ | భాగ్యలక్ష్మి | డీఎస్‌డీఓ |
| ఖానాపూర్ | సౌజన్య | డీటీడబ్ల్యూఓ |
| చెన్నరావుపేట | డాక్టర్ బాలకృష్ణ | జిల్లా పశుసంవర్థక శాఖ |
| సంగెం | పుష్పలత | బీసీ సంక్షేమాధికారి |
| వర్ధన్నపేట | సురేష్ | ఏడీ అగ్రికల్చర్ |
| రాయపర్తి | పి.సురేష్‌కుమార్‌నాయుడు | జిల్లా మత్స్యశాఖ అధికారి |
| పర్వతగిరి | సంజీవరెడ్డి | డీసీఓ |
| నెక్కొండ | ఉషాదయాళ్ | జిల్లా వ్యవసాయ అధికారి |

# సిండికేట్ మందు దందా

మొదటి పేజి తరువాయి

**జిల్లా కేంద్రంలోనే సిండికేట్..........**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం పరిధిలోని మద్యం వ్యాపారులు ఆయా వైన్స్‌లలో మాత్రం ఎంఆర్‌పి రేట్లకు విక్రయాలు జరుపుతున్న క్రమంలో ఎటువంటి లాభం రాకపోవటం మూలంగా సిండికేట్ మారి అక్రమ మార్గంకు తెరదీశారు. ప్రతి నెల ఎక్సైజ్, పోలీస్ శాఖకు మామూల్లు ఇవ్వాల్సి ఉండగా మరో దారి లేక ఇటువంటి కొత్త విధానంకు తెరలేపారనే ఆరోపణలు వస్తున్నాయి. వైన్స్ షాపులను సమయానికి ముందే మూసి వేసి బెల్ట్ షాపులను మద్యం ప్రియులు వెళ్లే విధంగా నడుస్తున్నారు. పట్టణంలోని వైన్స్ షాపుల నుండి బెల్ట్ షాపులకు చెందిన వారు మద్యంను ఎంఆర్‌పి ధర కన్నా క్వార్టర్‌కు రూ. 20, బీర్లకు 20 నుండి 30 చొప్పున అమ్మకాలు చేసి స్టాక్‌ను తరలిస్తున్నారు. బెల్ట్ షాపుల వారు వారు కొనుగోలు చేసిన ధర కన్నా అదనంగా క్వార్టర్, బీర్లకు రూ. 20, 30 చొప్పున మద్యం ప్రియుల నుండి ముక్కుపిండి వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వైన్ షాపులలో బెల్ట్ షాపుల వారు కొనుగోలు చేసి విక్రయాలు చేయటం చట్టపరంగా తప్పని తెలిసినా సంబంధిత శాఖ అధికారులు నెలసరి మామూళ్లు వస్తుండటంతో బెల్ట్ షాపుల నిరోధంకు చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే.......**

భూపాలపల్లి పట్టణంలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయి. కిరాణం, పాన్‌షాప్‌లు, ఇతర దుకాణాల్లో సైతం మద్యం విక్రయాలను అడ్డుఅదుపు లేకుండా చేస్తున్నారు. ఆసుపత్రులు, కాలేజీలు, స్కూల్స్, ఆలయాలు అనే తేడా లేకుండా బెల్ట్‌షాపులు నడిపిస్తున్నారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపుల నిరోధకంకు చర్యలు తీసుకుంటుందని భావించినా అటు దిశగా ఎటువంటి చర్యలు లేకపోవటం మద్యం ప్రియులను మరింత ఆర్థికంగా దోపిడికి గురవుతున్నారు. సిండికేట్ నుండి తీసుకున్న మద్యంను అధిక ధరలకు అమ్ముతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. సిండికేట్ వారు ఇదో రకం కొత్త తరహా దోపిడికి పాల్పడుతున్నా అడిగే నాధులు లేకుండా పోయారు. దీంతో బెల్ట్ షాపుల జోరు సాగుతున్నది. ఇటువంటి అక్రమ వ్యాపారం సాగుతున్నా సంబంధిత శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ప్రేక్షక పాత్ర పోషించటం పట్ల సర్వత్రా ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా కొద్ది రోజులు పట్టణంలోని వైన్స్‌లలో బీర్లను బెల్ట్ షాపులకు తరలించి కొరత ఉందని నో స్టాక్ బోర్డు పెట్టడం జరిగింది.

**సిండికేట్ మద్యం కాకుంటే పట్టుకోవటమే........**

సిండికేట్ మాయాజాలం మరింత విశ్వరూపం ప్రదర్శిస్తున్నది. సిండికేట్ పరిధిలో ఉన్న వైన్స్ నుండి కొనుగోలు చేసిన మద్యంకు ప్రత్యేకించి స్టిక్కర్లు వేస్తుండటంతో ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోవటం కష్టంగా మారింది. ఒక వేళ బెల్ట్ షాపుల వారు ఇతర ప్రాంతాల నుండి మద్యంను కొనుగోలు చేసి విక్రయాలు చేస్తు గుర్తించి మద్యంను లాక్కెళ్లటం జరుగుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా సిండికేట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. స్టిక్కర్స్ లేని మద్యంను ఈ ప్రవేట్ సైన్యం గుర్తించి లాక్కుపోవటం గత కొంత కాలంగా జరుగుతున్నది. స్థానికంగా ఉన్న వైన్స్ నుండి మాత్రమే కొనుగోలు చేసిన మద్యంకు మాత్రమే సిండికేట్ వారు హామీని ఇస్తూ, ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చే మద్యంను మాత్రంను అమ్మకుండా నిరోధించటం జరుగుతున్నది. ఇంతటితో ఆగని సిండికేట్ వారు బెల్ట్ షాపులకు మద్యంను అమ్మటం కోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి రోజు వారి అమ్మకాలు చేస్తున్నారు.

**ఇందుకు మామూళ్లే కారణమా...?**

ఇంత పెద్ద ఎత్తున బెల్ట్ షాపులలో అధిక ధరలతో అమ్మకాలు చేయటం, సిండికేట్ ఇష్టారాజ్యంగా నడుస్తుందంటే ఇందుకు ఆయా శాఖలకు నెలసరి మామూళ్లు ఇస్తున్నారనే నిజం కనబడుతున్నది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడవాల్సిన వైన్స్ అందుకు విరుద్ధంగా నడవటం ఆయా శాఖలకు కనబడటం లేదా అనే ప్రశ్న తలేత్తుతున్నది. నెలసరి జీతంతో పాటు అదనంగా మామూళ్లు వస్తున్నందున సంబందిత శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి తనిఖీలు మాత్రమే చేస్తూ సంబందిత శాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

# మా గోడు ఎవరికి పట్టింపు లేదా?

మొదటి పేజి తరువాయి

నాలుగు సంవత్సరాలు గడిచినా ఇప్పటికి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. గత ప్రభుత్వంలో ప్రారంభించిన ఈ రోడ్డు పనులు నామమాత్రంగానే చేపట్టారు. దీంతో రోడ్డు వెడల్పుకు 66ఫీట్లు త్రవ్వకాలు జరిగాయి. అవి అలాగే ఉండడంతో ఇటీవల పడిన వర్షాలకు అవి నిండు కుండాలా చెరువులను తలపిస్తున్నాయి. రోడ్డుకు ప్రక్కన ఉన్న ఇంట్లోకి వెళ్లాలంటే చిన్నపాటి బోటు వేసుకోని వెళ్లాల్సి వచ్చే పరిస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపుల నీరు నిల్వ ఉండడంతో దోమలు నిలయంగా మారి స్థానికులు రోగాలు బారిన పడాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా కాలువ నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుంది. రోడ్డు మార్గాన వచ్చిపోయే వాహనదారులు కూడా తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలను క్రాస్ చేసే సమయంలో రోడ్డు గుంతలోకి వెళ్ళిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. ఈ రోడ్డు నుండే మల్యాల కృషి విజ్ఞానకేంద్రానికి నిత్యం అధికారులు వెళ్లాల్సి ఉంటుందని, ప్రభుత్వ వసతి గృహాలకు కూడా ఈ మార్గం గుండా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిల్వ ఉన్న నీటిలో చెత్తచెదారంతో పాటు గడ్డి కూడా మొలకెత్తిందని దీంతో బ్యాక్టీరియా వృద్ధిచెంది రోగాలకు కారణమవుతున్నాయని అన్నారు. గత నాలుగైదు సంవత్సరాల నుండి రోడ్డు వెడల్పు పనులు ఎందుకు పూర్తి కావట్లేదనే సమాధానం పాలకవర్గం చెప్పాలని పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటి పాలకవర్గం సంబంధిత సమస్యను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని వారు కోరుతున్నారు.

–మున్సిపల్ కమిషనర్ వివరణ: సమస్య మా దృష్టికి రాలేదని అట్టి రోడ్డును పరిశీలించి వెంటనే రోడ్డుకు ఇరువైపులా నిలిచిన నీటిని తొలగి స్తామన్నారు.



# సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి

**పోడుదారులకు, కౌలు రైతులకూ అమలు చేయాలి**

**వ్యవసాయేతర భూములను గుర్తించి తొలిగించాలి**

**ప్రత్యేక మహాజనసభలో రైతుల మిశ్రమ స్పందన**

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*





రైతులు సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా వర్తింపజేయాలని, అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి వ్యవసాయేతర భూములను రైతు భరోసా స్కీం నుండి తొలిగించాలని గూడూరు పిఏసిఎస్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక మహాజనసభలో రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన రైతు బంధును ఈ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో అమలు చేయనున్న కార్యక్రమంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన నేపథ్యంలో మండలానికి సంబంధించి ఈ ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. కాగా ఈ మహాజనసభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి హాజరైన రైతులు రైతు భరోసా అమలు చేయాల్సిన తీరుపై మిశ్రమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. చిన్నసన్నకారు రైతుల ప్రయోజనం దృష్ట్యా వారికున్నంత వరకే రైతు భరోసా అమలు చేయాలని కొందరు రైతులు అభిప్రాయపడగా విస్తీర్ణంతో సంబంధం లేకుండా రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్నా రైతు భరోసా ఇవ్వాలని మరికొంతమంది రైతులు కోరారు. రైతు భరోసాను ఈ సారి కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులతో పాటు గిరిజనేతర రైతులకు కూడా పోడు భూములకు హక్కు పత్రాలు అందజేసి రైతు భరోసా వర్తింపజేయాలని కోరారు. మండలంలో గూడూరుతో పాటు ఉన్న గిరిజన గ్రామాల్లో గిరిజనేతర రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు లేవని, గతంలో మాదిరిగానే పహాణీ నఖళ్ల ఆధారంగా రైతు భరోసా ఇస్తూ బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందజేయాలని సభలో కోరారు. రైతు భరోసా మొత్తాన్ని ప్రభుత్వం తొలుత ప్రకటించిన విధంగా కాకుండా సీజన్‌కు రూ.10 వేల చొప్పున యేడాదికి రూ.20 వేలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, అదికూడా జూన్, డిసెంబర్ మాసాల్లో ఖచ్చితంగా రైతులకు అందేలా చూడాలని మరికొందరు రైతులు కోరారు. రైతు బంధు పేరుతో గత ప్రభుత్వం విచ్చలవిడిగా డబ్బులు పంచి పెట్టిందని, బీడు భూములకు, ప్లాట్లు తీసి అమ్ముకున్న భూములకు, గుట్టల ప్రాంతాలకు కూడా రైతుబంధు ఇచ్చారని, దీనివల్ల వందల ఎకరాల భూములు ఉన్నవారే భారీగా లబ్ధి పొందారని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈసారి అలా కాకుండా వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే జరిపి నిజమైన సాగు భూములను గుర్తించి వాటికే రైతు భరోసా అమలు చేయాలని రైతులు కోరారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా రైతుబంధు పొందారని ఇలా జరగకుండా ఉండేందుకు తెల్ల రేషన్ కార్డు ప్రాతిపదికన నిజమైన రైతులకు రైతుభరోసా అందించాలని కోరారు. అదేవిధంగా రైతు భరోసా వంటి అంశాలే కాకుండా పండించిన పంటలకు మద్దతు ధరల కోసం కూడా రైతులు తమ గళం వినిపించాలని మరో రైతు తన గళం వినిపించాడు. చివరగా పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక మహాజనసభలో రైతులు వెలుబుచ్చిన ప్రతి అభిప్రాయాన్ని తీర్మానం రూపంలో ప్రభుత్వానికి అందజేస్తామని స్పష్టం చేసారు. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కూడా తన అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ ప్రత్యేక మహాజనసభలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యు, మండల వ్యవసాయాధికారి రాకేష్, డిసిసిబి మేనేజర్ చైతన్య, పిఏసిఎస్, ఎఎంసి వైస్ చైర్మన్లు వేం శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల నరేష్‌రెడ్డి, పలువురు డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.




## భాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారి

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*



గూడూరు మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా నియామకమైన మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమాధికారి మంకిడి ఎర్రయ్య గురువారం భాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం ఈనెల 3తో పూర్తయిపోయిన నేపథ్యంలో జిల్లాలోని 14 మండలాలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ అదేరోజు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా గూడూరు మండల ప్రత్యేకాధికారిగా వ్యవహరించనున్న ఎర్రయ్య గురువారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి భాధ్యతలు చేపట్టారు. పలు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి కూడా గతంలో ఎర్రయ్య గూడూరు మండలానికి ప్రత్యేకాధికారిగా పని చేసారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*



దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి కోరారు. మండలంలోని మర్రిమిట్ట శివారులోని జ్యోతిబాపూలే బాలికల గురుకులంలో అయోధ్యాపురం పిహెచ్‌సి వారి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులం పరిసరాలను, వంట గదులను, డైనింగ్ హాల్స్‌ను పరిశీలించారు. ప్రతి రోజు పిల్లలకు అప్పుడే వండిన వేడివేడి పదార్థాలు అందజేయాలని, పిల్లలందరు వ్యక్తిగత శుభ్రత పాటించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని గురుకులం అధికారులను కోరారు. గురుకులంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 45 మంది బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి ముగ్గురి నుండి రక్త నమూనాలు సేకరించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఛాతి నొప్పితో భాధపడుతున్న ఓ బాలికను సిహెచ్‌సికి తరలించి చికిత్స చేయించారు. వైద్యాధికారి పుష్పలత నేతృత్వంలో ఈ వైద్యశిబిరం నిర్వహించగా హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, హెచ్ఇఓ లోక్యానాయక్, పిహెచ్ఎన్ కోమల, సూపర్‌వైజర్స్ గణేష్, హేమలత పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలి

*గంగారం, జూలై 4, ప్రభాతవార్త*



ప్రజా ప్రతినిధులుగా తమ పదవీకాలం ముగిసినప్పటికీ నాయకులుగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఎల్లవేళలా కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. గంగారం మండలపరిషత్ పాలకవర్గ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో గురువారం ఎంపిపి, జెడ్పీటీసిలతో పాటు ఎంపిటిసి సభ్యులను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులను పూలదండలు, శాలువాలతో సత్కరించారు. మెమెంటోలు అందజేసారు. ఈ సందర్భంగా జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల పరిషత్ పాలకవర్గం మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. ఇదే స్పూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసే వారే నిజమైన రాజకీయనాయకులన్నారు. తమ పదవీ కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మండల జెడ్పీటీసి ఈసం రమసురేష్‌తో పాటు పదవీకాలం ముగించుకున్న ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, వైస్‌ఎంపిపి ముడిగ వీరభద్రపోతయ్య, ఎంపిటిసి భద్రక్కప్రభాకరన్న, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె సయ్యద్‌లు వీడ్కోలు సన్మానం పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు ముడిగ పోతయ్య, రాదారపు కొమురయ్య, ధనసరి కమలహాసన్, ధనసరి సారయ్య, ఈసం నర్సక్క, ఈసం సమ్మయ్య, మద్దెల సాంబయ్య, ముడిగ విజయ్, బానోతు సేవాలాల్, రామస్వామి, శ్రీరాములు, సురేష్, సతీష్, బాలు, భోజ్యా, సారయ్య పాల్గొన్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*



గూడూరు మండల కేంద్రంలోని మానుకోట జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన ఓ రెస్టారెంట్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ గురువారం ప్రారంభించారు. బొంగులతో ప్రత్యేకంగా నిర్మించిన షెడ్డులో నిర్వహించేందుకు సిద్దం చేసిన ఈ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య వర్ధంతి

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం జరుపుకున్నారు. ఈమేరకు మండలంలోని సీతానాగారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు. భూస్వామ్య దోపిడి, దౌర్జన్యాలు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచి ఉద్యమించిన కొమురయ్య అదే పోరాటంలో వీరమరణం పొందారని అన్నారు. కొమురయ్య స్పూర్తితో ప్రజా వ్యతిరేక పాలకులపై ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ నాయకుడు ఈరెల్లి మల్లేష్, కొమురయ్య, భద్రక్క, పాపయ్య, వెంకటయ్య, వీరమల్లు, లక్ష్మి పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలు

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-చల్లగరిగలో ఆస్కార్ గ్రంధాలయం ప్రారంభం

-గ్రంధాలయ, శివలయ అభివృద్ధి కోసం రూ. 10 లక్షల నిధుల కేటాయింపు...

-త్రిబుల్ ఆర్ నాటు..నాటు..పాటతో ఉర్రూతలూగించిన ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్



చిట్యాల, జూలై 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయ రచయిత చంద్రబోస్ నిర్మించిన ఆస్కార్ గ్రంధాలయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కనుకుంట్ల సుభాష్ చంద్రబోస్ తల్లి మధునమ్మ స్మారకార్థం రూ. 36 లక్షల వ్యయంతో శివాలయం పక్కన ఆస్కార్ గ్రంధాలయాన్ని నిర్మించారు. ఆస్కార్ అవార్డు అందుకున్న అనంతరం అతని స్నేహితులు గ్రామంలో సన్మాన కార్యక్రమాన్ని గతంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతని ఇంటి పక్కన ఉన్న గ్రంధాలయం శిధిలావస్థకు చేరుకుందని, గ్రంధాలయానికి మరమ్మత్తులు చేపట్టాలని స్నేహితులు అతని దృష్టికి తీసుకువచ్చారు. తన స్థాయిని పెంచిన గ్రంధాలయాన్ని పునర్నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. చంద్రబోస్ ఇచ్చిన హామీ మేరకు రెండు అంతస్తుల భవన నిర్మాణ సముదాయాన్ని ప్రారంభించి పూర్తి చేశారు. ఈ మేరకు గ్రంధాలయానికి ఆస్కార్ గ్రంధాలయముగా నామకరణం చేసి ప్రారంభించారు. అనంతరం పౌర గ్రంధాలయ శాఖ సంచాలకులు ఏబీఎన్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని అన్నారు. విద్యాబుద్దులు నేర్పిన గ్రామాన్ని మర్చిపోకుండా ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ గ్రంధాలయాన్ని నిర్మించడం హర్షదాయకమన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు, పాఠకులు గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. గ్రంధాలయ, శివాలయ అభివృద్ధి కోసం రూ. 10 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రకటించారు. సినీ గేయ రచయిత సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని యువత పెడదారిన వెళ్లకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. చల్లగరిగా గ్రామాన్ని ప్రపంచ దేశాలకు చాటిన వ్యక్తి చంద్రబోస్ అని కొనియాడారు. అనంతరం గ్రంధాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును చంద్రబోస్, చంద్రబోస్ దంపతులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం చంద్రబోస్ తనకు ఆస్కార్ అవార్డు అందించిన త్రిబుల్ ఆర్ సాంగ్ నాటు..నాటు..పాట పాడడంతో సబికులంతా కోరస్ ఇచ్చారు. సమావేశంలో మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జిల్లా గ్రంధాలయ కార్యదర్శి శ్రీలత, మాజీ సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, లైబ్రేరియన్ చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో మత ఉన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ పిలుపునిచ్చారు. గురువారం నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 68వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగగా గ్రామాల్లో దొరల భూస్వాముల పటేల్ పట్వారి పెత్తందారుల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కడివండి గ్రామంలో దొర గడి ముట్టడించే కార్యక్రమంలో తుపాకీ గుండుకు నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆయన స్ఫూర్తితో 4000 గ్రామాల్లో ఎర్రజెండాలు పాతి లక్షలాది ఎకరాల భూములను పేదకు పంచి పేదల పక్షాన నిలబడిన భారత కమ్యూనిస్టు పార్టీ వేలాదిమంది యువకులు తమ ప్రాణాలను తునప్రాయంగా పెట్టి తెలంగాణను నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి చేయడం జరిగిందన్నారు. ఆనాడు సాగిన సాయుధ పోరాట అన్ని ఈనాటి బిజెపి హిందూ ముస్లింకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి మతం రంగు పూయటానికి ప్రయత్నం కొనసాగిస్తున్నారన్నారు. కానీ తెలంగాణ పల్లెలకు తెలుసు తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఆ తెలంగాన సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో నేడు కేంద్రంలో ఉన్న బిజెపి మత ఉన్మాద పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఇల్లందుల సాంబయ్య, గడ్డం నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐతయాకుబు, మహేందర్, హంస మంజుల, అమూల్య, పాలక పవన్, సమ్మక్క, దివ్య తదితరులు పాల్గొన్నారు.



సిపిఎం ఆధ్వర్యంలో...

దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సంఘం కట్టి బడిసెలు పట్టి బాంచన్ నీ కాళ్ల మొక్కుతా అన్న చేతులతో బవదుకులు ఎక్కుపెట్టి మట్టి మనుషులు చేసిన చారిత్రక తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్థంతి సీపీఎం నర్సంపేట కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలామాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య బలిదానం కొలిమోలే రాజకుంది. భూస్వాముల ఆగడాల్నీ కాల్చి బూడిద చేసిందన్నారు. దొడ్డి కొమరయ్య అక్షరాస్యుడు కాదన్నారు. మార్క్బ ను చదవలేదు, మావోను అధ్యయనం చేయలేదు. కానీ వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అగ్గి రాజేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, మండల ,పట్టణ నాయకులు కందికొండ రాజు, కత్తి కట్టయ్య, పెండ్యాల సారయ్య, రాజులపాటి సూరయ్య, పత్కాల బాబు, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, యాలలక్ష్మి, విలియం కేరి, రాధ, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో...

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సీపీఐ నెక్కొండ మండల కార్యదర్శి ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు. గురువారం నెక్కొండ మండలంలోని కనికర గుడిసెల దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్థంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాయుధ పోరాటంలో పాల్గొని సర్వస్వం త్యాగం చేసిన కుటుంబాలకు పెన్షన్లు ఇవ్వకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుమానించిందన్నారు. పోరాట యోధుల చరిత్ర ఆనాటి యోధుల త్యాగాలను విస్మరించిన టిఆర్ఎస్, బిజెపిలకు తెలంగాణ త్యాగాల చరిత్ర గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, స్వేచ్ఛా సమానత్వం కోసం నిజాం పాలనకు కమ్యూనిస్టులు గోరి కట్టారని, కానీ నేడు ఆ పోరాటంలో పాల్గొనని బిజెపి లాంటి పార్టీలు చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్ర నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోరాట యోధుల చరిత్రను భవష్యత్ తరాలకు తెలిసేలా వారి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చడంతో పాటు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైదం యాకయ్య, చెలకలపల్లి శ్రీనివాస్, బక్కి నర్సయ్య, ఎండి పాషా, పిట్టల బుచ్చమ్మ, కనుకుల సుగుణమ్మ, పైండ్ల కమలమ్మ, చెలకలపల్లి సరోజన, కనకమ్మ, నీలం భద్రమ్మ, జమాండ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.






కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## నర్సంపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శిల ఎన్నిక

నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త





నర్సంపేట జోన్ (నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి) కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యదర్శిల ఎన్నిక గురువారం సిటిజన్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించారు. వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, రాంరెడ్డి, కోశాధికారి ముఖర్జీ, సహాయ కార్యదర్శి మల్లిఖార్జున్, సాంబమూర్తి పర్యవేక్షణలో నర్సంపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎర్ర జగన్మోహన్ రెడ్డి, కార్యదర్శిగా గండి నర్సయ్య గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో కబడ్డీ క్రీడలను అభివృద్ధి పరచడానికి ఒక క్రీడాకారుడిగా తన వంతు కృషి చేస్తానని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి గండి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో కబడ్డీ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నానని, భవిష్యత్తులో కూడా కబడ్డీ క్రీడా మరింత అభివృద్ధి పరచడానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘ సభ్యులు సోనబోయిన సారంగపాణి, గూడెపు భిక్షపతి, గుండేటి రవీందర్ గౌడ్, బానోతు దేవిలాల్, చెన్నబోయిన రామదాస్, కబడ్డీ కోచ్ యాట రవికుమార్, నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలకు చెందిన వివిధ గ్రామాలలోని సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నల్లబెల్లి, జూలై 4, ప్రభాతవార్త

సర్పంచ్‌ల పదవి కాలం ముగిసి మూడు నెలలు కావస్తున్నా వారి పదవి కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తాజా మాజీ సర్పంచ్‌లు గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు ప్లాకార్డులతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ ఇటీవల అప్పుల బాదలు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న మాజీ సర్పంచ్‌లకు ప్రభుత్వం 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు ఆ కుటుంబాలను ప్రభుత్వం బాధ్యతగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్న మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడం బాదాకరమని దీనిపై గతంలో రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసి ఆమె ద్వారా తమ గోడును వినతిపత్రం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించామని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా మాజీ సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్‌లు చేసుకున్న ఆత్మహత్యలను ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. త్వరితగతిన పెండింగ్ బిల్లులను చెల్లించనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనా... ప్రతీకార పాలన...?

## -బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త- బాలసముద్రం: గత ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అని చెప్పి, ప్రతీకార పాలన తీర్చుకుంటుందని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకతను కూడగట్టుకుంటుందని అన్నారు. హామీలు నెరవేర్చకుంటే నిలదీస్తున్నటువంటి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిదులపై కేసులు పెడుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తరు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. కులాల మధ్య, మతాల మధ్య చిచుచ పెడుతూ శాంతి భద్రతలకు కూడా కాపాడలేని నిస్సా య స్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా నీళ్లు, నిధులు, నియామకాలు అనేటువంటి నినాదంతో అనేక ఉద్యమాలు చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని పేదల్లో బ్రహ్మాండంగా రైతాంగానికి సకాలంలో ఎరువులు, రైతుబంధు, రైతుబీమాను అందించామని రుణమాఫీ కూడా చేశామని ఈ సందర్భంగా తెలిపారు. వారు ఇచ్చినటువంటి హామీల్లో రుణమాఫీ హామిని అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తర్జనభర్జన పడుతున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి చెక్కులు కూడా ఇవ్వలేదని సిఎంఆర్ఎఫ్ ఇవ్వలేని దుస్థితిలో ఉందని అన్నారు.కాలయాపన చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నెల మేడిగడ్డ కృంగిపోయిందని, మరొక నెల విద్యుత్ అవినీతి అని, మరొక నెల టెలిఫోన్ ట్యాపింగ్ అని తాత్సరం చేస్తున్నారని అన్నారు.ప్రజల పక్షాన కొట్లాడాలని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా కేసిఆర్ ప్రభుత్వము జిల్లా పార్టీ కార్యాలయాలకు స్థలాలను కేటాయించిందని అన్నారు. మిగతా పార్టీలకు ఏ విధంగానైతే స్థలాలను కేటాయించిందో బిఆర్ఎస్ పార్టీకి కూడా అదే విధంగా కేటాయించిందని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ వ్యాప్తంగా అవినీతి, అసత్య ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. సర్వే నెంబర్ 1066లో ఒక ఎకరం భూమిని బిఆర్ఎస్ పార్టీ రూ.4,84,000కు కొనుగోలు చేసి పార్టీ కార్యక్రమాలకు, పార్టీ కార్యకలాపాలకు వాడుతుందని అన్నారు. కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంపై ముస్సి పాలిటి డిప్యూటి కమీషనర్ జిల్లా పార్టీ కార్యాలయాలకి కేటాయించిన భూమిని క్యాన్సిలేషన్ చేయాలని వినతిపత్రాన్ని అందజేశారని అన్నారు. పంపినటువంటి నోటీసులకు వివరణతో కూడిన సమాధానాన్ని బుదవారం రోజున డిప్యూటి కమీషనర్‌కు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్ధన్‌గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పోరేటర్లు చెన్నం మధు, బోయినపల్లి రంజిత్‌రావు, నల్ల స్వరూపారాణి, ఇమ్మడి లోహిత రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రాములు, నార్లగిరి రమేష్, నయీముద్దీన్, ఉడుతల సారంగపాణి, కుసుమ లక్ష్మినారాయణ బండి రజినికుమార్, పరుషురామ్, యాదగిరి, పోలెపల్లి రామ్మూర్తి, సాల్మోజీ రవీందర్, విద్యార్థినాయకులు శరత్చంద్ర, బైరపాక ప్రశాంత్, సుమన్, వీరస్వామి, నాగరాజు, లంక రాజ్, గోపాల్, సారం రఘుతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్-I డిపో ఎప్పుడు అగ్రస్థానంలో ఉండాలి

### -ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణ రాష్ట్రంలో జిటిఎస్ఆర్టిసి వరంగల్ వన్ డిపో ఎప్పుడు అగ్రస్థానంలో ఉండాలని ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను కార్మికులను ఉద్దేశించి అన్నారు. వరంగల్ వన్ డిపో కార్మికులు రాష్ట్రంలోనే అధిక ఆదాయం తీసుకురావడంలో, ఇంధన పొదుపులో ముందుండాలని కోరారు. తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ నందు వరంగల్ 1 డిపో ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి అయిన శుభ సందర్భంలో రీజనల్ మేనేజర్ డి.విజయభాను వరంగల్ 1 డిపో కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిపో ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రీజినల్ మేనేజర్ డి.విజయభాను, డిప్యూటి రీజినల్ మేనేజర్(ఆపరేషన్) కేశరాజు భానుకిరణ్‌లు డిపో నందు కేక్ కట్ చేసి సిబ్బందికి కేక్ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ టి.శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్, హనుమకొండ బస్టాండు స్టేషన్ మేనేజర్ నిర్మల, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

## -సిపిఐ రా కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాటతొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాయుధ పోరాటంలో పాల్గొని సర్వస్వం త్యాగం చేసిన కుటుంబాలకు పెన్షన్లు ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవమానించిందన్నారు. పోరాట యోధుల చరిత్రను ఆనాటి యోధుల త్యాగాలను విస్మరించిన టిఆర్ఎస్, బిజెపిలకు తెలంగాణ త్యాగాల చరిత్ర గురించి మాట్లాడే నైతిక హక్కుల ఏదని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, స్వేచ్ఛా సమానత్వం కోసం నిజాం పాలనకు కమ్యూనిస్టులు ఘోరి కట్టారని, కానీ నేడు ఆ పోరాటంలో పాల్గొనని బిజెపి లాంటి పార్టీలు చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్ర నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలిసేలా వారి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చడంతో పాటు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, ఏబోయిన శ్రీనివాస్, కుండె నర్సయ్య, రమేష్, దేవా, కొట్టె వెంకటేష్, అంబి సాంబయ్య, బొట్టు బిక్షపతి, నిమ్మల మనోహార్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాల శివాలయంలో మహా అన్నదానం

పర్వతగిరి, జులై 4, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం పర్వతాల శివాలయంలో ప్రతి నెలలో వచ్చే మాస శివరాత్రి సందర్భంగాగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు పర్వతగిరి మండల టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని పర్వతగిరి బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతపల్లి సోమేశ్వరరావు, మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, కల్లెడ మాజీ సర్పంచ్ చినపాక శ్రీనివాస్, వార్డు సభ్యులు కంటే ఏకాంతం, పర్వతగిరి మండల మాజీ టిఆర్ఎస్ అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్, పర్వతాల శివాలయం సభ్యులు చింతల శ్రీనివాస్, మనోహార్, హర్షకుమార్, చిన్నపెల్లి అజయ్, శివప్రసు నాయక్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై సమీక్ష

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్ఆర్ భూసేకరణ, ఓఆర్ఆర్ అలైన్‌మెంట్, వరంగల్ మాస్టర్ ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కూడా మాస్టర్ ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, జీడబ్ల్యూఎంసీ పరిధిలో రిటైనింగ్ వాల్ల నిర్మాణం, వరద నివారణ చర్యలు ఇంకుడు గుంతల నిర్మాణం, కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులు తదితర అంశలపై సెక్రటరియట్‌లో వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా డెఫ్ అండ్ డంబ్ పిల్లలకు అన్నదానం

ప్రభాతవార్త- బాలసముద్రం: హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ నేత బిల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఏటా దయాకర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా డఫ్ అండ్ డంబ్ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి చెప్పారు. 6 సార్లు ఎమ్మెల్యేగా ఒక దఫా ఎంపీగా, మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పోగులకొండ వేణు, నేతలు ఉబ్బని సింహాద్రి, బిళ్ల ఉషశ్రీ, కుంట మధు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

నీట్, యూజీసీ, నెట్ లీకేజీలను సుప్రీం
కోర్టు సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయించాలి
కేంద్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవీందర్
ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్
ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి



**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ ములుగు జిల్లాలో విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, జిల్లా నాయకురాలు నారా దిలీప్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్‌లు తెలిపారు. వామ పక్ష విద్యార్థి సంఘాలు, యువజన సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ములుగు జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్ కుమార్, ఎన్ఐటి చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి లను భర్తరఫ్ చేయాలని, నీట్ పరీక్ష ఫలితాలను తక్షణమే రద్దు చేసి పరీక్షలను మళ్లీ నిర్వహించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా కుమ్మరి సాగర్, నారా దిలీప్, మామిడిశెట్టి కోటి, తోకల రవిలు మాట్లాడుతూ నీట్, యూజీసీ, నెట్ పరీక్ష పేపర్ లీకేజీల వల్ల దేశంలో సుమారు 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. లీకేజీల ఉదాంతం రోజురోజుకు పెరిగి పెద్దదవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటి వరకు బీహార్ పోలీసులు 14 మందిని అరెస్టు చేశారని, అదేవిధంగా మరికొంత మందికి నోటీసులు జారీ చేసి సిబిఐ విచారణ అని చేతులు దులుపుకున్నారని వారు విమర్శించారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై ఇప్పటి వరకు సమగ్ర విచారణ దర్యాప్తు జరుగలేదని వారు మండి పడ్డారు. గత ఏడేళ్లలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో సుమారు 70 ప్రవేశ, పోటీ పరీక్షల పేపర్స్ లీకేజీ అయ్యాయని, దీని వల్ల 1.7 కోట్ల మది అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారాయని, మరోవైపు వెలుగులోకి రాని లీకేజీలు ఇంకెన్నో ఉన్నాయని విమర్శించారు. పేపర్ లీకేజీల వల్ల విద్యార్థులకు, నీట్ మరియు నెట్ పేపర్స్ లీకేజీ వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయమంటే కేంద్ర ప్రభుత్వం తమ తప్పును కప్పి పుచ్చుకోవడం కోసం ది నోటిఫికేషన్ ఆఫ్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టాన్ని తీసుకొస్తున్నట్లు ప్రకటించడం సిగ్గుచేటని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజ్ కుమార్, వేణు, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, ముషారఫ్, అశోక్, డివైఎఫ్ఐ నాయకులు సద్దాం హుస్సేన్, ఎన్ఎస్‌యుఐ నాయకులు గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## కలెక్టర్‌ను కలిసిన గొల్లపల్లి రాజేందర్

ములుగు, జూలై 4, ప్రభాతవార్త :



ములుగు జిల్లా నూతన కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను ములుగు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రహారీ గోడలు నిర్మిస్తూ రైతులకు దారి లేకుండా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు



**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంతో పాటు ప్రేమ్ నగర్, జంగాలపల్లి, వెంకటాపూర్ మండల కేంద్రాలలో స్థిరాస్తి వ్యాపారులు నిర్మిస్తున్న ప్రహారీ గోడలను సిపిఐ బృందం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ స్థిరాస్తి వ్యాపారాల పేరుతో కొంత మంది వ్యాపారులు భూములు కొనుగోలు చేసి ఆ భూముల చుట్టూ ప్రహారీ గోడలను నిర్మిస్తూ రైతులకు దారి లేకుండా చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో పంట కాలువలు లేకుండా చేస్తున్నారని, రైతులకు సాగునీరు అందక అవస్థలు పడుతున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ప్రహారీ గోడలను తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఇంజం కొమురయ్య, ముత్యాల రాజు, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టమ్మ ఎకో పార్క్ పనులను పరిశీలించిన కలెక్టర్

సారంగపల్లి, చిన్నగుంటూరుపల్లి, ఇంచర్లలో
కేంద్రీయ విశ్వ విద్యాలయం, సమీకృత గురుకులాల
విద్యా సంస్థలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లకు స్థల పరిశీలన



**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో గట్టమ్మ ఎకో పార్క్ లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గురువారం పరిశీలించారు. ఎర్రి గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఎకో పార్క్ లో జరుగుతున్న పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎకో పార్క్ పనుల వివరాలను, వన మహోత్సవం కార్యక్రమంలో పార్క్ లో ఒకే రోజు 10 వేల మొక్కలను నాటే కార్యక్రమ వివరాలను, ప్లాంటేషన్ వివరాలను తదితర అంశాలను జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న ఘట్టమ్మ ఎకో పార్క్ పనులను వేగవంతం చేయాలని ప్రజాదరణ పొందే విధంగా సుందరీకరించాలని అన్నారు. వనమహోత్సవం కింద నాటే ప్రతి మొక్క బతకటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, మొక్కలు నాటేందుకు సరైన స్థలాలను ఎంపిక చేయాలని, గుంతల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మొక్కల ఎంపిక, భూమి సిద్ధం, మొక్క ఎంపికతో పాటు, ఎరువు వేయడం, మొక్కలు నాటిన తర్వాత వాటికి నీటిని పోయడం, సంరక్షించడం, వాచర్ ఏర్పాటు, మొక్కల సంరక్షణ వంటి వాటిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం పై అలాగే మొక్కల సంరక్షణ విషయమై అందరికి అవగాహన ఉండాలన్నారు. ఎక్కడ అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్ తదితరులు ఉన్నారు. కాగా సారంగపల్లిలో కేంద్రీయ విశ్వ విద్యాలయం కోసం 6 ఎకరాలు స్థలం, చిన్న గుంటూరు పల్లిలో సమీకృత గురుకులాల విద్యా సంస్థల ఏర్పాటు కోసం 20 ఎకరాలు, ఇంచర్ల లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ భాస్కర్ తో పాటు ఆర్.ఐ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పస్రా సిఐని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ములుగు, జూలై 4, ప్రభాతవార్త :



గోవిందరావుపేట మండలం పస్రా పోలీస్ స్టేషన్ సిఐగా జి. రవీందర్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గోవిందరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్ రావు, పూర్ణ చందర్, లకావత్ చందూలాల్, అజ్మీర సురేష్, ఉట్ల మోహన్, బత్తుల రాణి, జి. వెంకన్న, దర్శనాల సంజీవ, కొండ రమేష్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యాలు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతికి పాటుపడిన హెచ్.ఎం సందీప్

నిబద్ధతతకు, క్రమశిక్షణకు మారుపేరు
విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన హెచ్.ఎం
స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్
టి.టి.యు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్
ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి



**వెంకటాపూర్, జూలై 4, ప్రభాతవార్త :** విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడిన నిబద్ధత క్రమశిక్షణ కలిగిన ప్రధానోపాధ్యాయులు సుంకరి సందీప్ అని లక్ష్మీదేవిపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అన్నారు. వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ అధ్యక్షతన గురువారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సందీప్ ప్రధానోపాధ్యాయుడిగా గత 6 సంవత్సరాలు విద్యార్థులకు విద్యా బుద్ధులను నేర్పి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాడని తెలిపారు. టిటియు జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు అనేవి సహజమని, సందీప్ సార్ ఎక్కడ పనిచేసిన విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి వారికి న్యాయం చేస్తాడని అన్నారు. ఇటీవల బదిలీపై నర్సింగాపూర్ పాఠశాలకు వచ్చిన సర్వర్ అహ్మద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, పీఆర్టీయు రాష్ట్ర నాయకులు బండి సురేష్, కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు వేణు, సాంబయ్య, మాదాసు సుమన్, అంగన్‌వాడీ టీచర్ ఎర్రబెల్లి సరోజన, పాఠశాల చైర్మన్ బస్వోజు రమ, గ్రామస్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈరహదారిపై ఎందుకంత నిర్లక్ష్యం

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా
ఎప్పుడూ తూతూమంత్రంగానే మరమ్మత్తులు
హైలెవల్ వంతెన నిర్మాణం కలేనా
నిత్యం ప్రమాధాలు జరుగుతున్నా పట్టింపేది?
ఓవర్‌లోడ్ వాహనాలపై చర్యలు ఎక్కడ?

మంగపేట జూలై4, ప్రభాతవార్త

ఏటూర్‌నాగారం-మంగపేటకు మధ్యలో ఉన్న జీడివాగుపై నిత్యం ప్రమాధాలు జరుగుతున్నా అధికారులు ఎందుకంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలియని పరిస్థితి. ఈలోలెవల్ బ్రిడ్జిపై రోడ్డు ధ్వసం కావడంతో గుంతలు ఏర్పడి ఇనుప సువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. గతంలో ఈబ్రిడ్జి పైనే వాహనాలు అదుపు తప్పి అనేక మంది మృత్యువాత పడ్డారు. ఏటూర్‌నాగారం ఎస్ఐ ఇంద్రయ్య, కమలాపురం గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ బందెల సాంబయ్య మరి కొంత మంది ఈబ్రిడ్జి పైనే మృత్యువాత పడ్డారు.

కూత వేటు దూరంలో ఉన్న ఐటీడీఏ, ఏటూర్‌నాగారం ఏఎస్పీ పోలీస్ కార్యాలయం ఉన్నా సంబందిత అధికారులు పట్టించు కోవడం లేదు.

కమలాపురం నుండి ఏటూర్‌నాగారం వెళ్ళే దారిలో ఉన్న లోలెవల్ వంతెన జీడివాగుపై సీసీ రోడ్డు గతంలో నుండే ఉంది ప్రతీ సంవత్సరం వర్షాకాలం మొదలైందంటేనే ఓవర్ లోడ్ వాహనాలు వెళ్ళడంతో రోడ్డు గుంతలు పడి ఆరోడ్డుపై నుండి ఇతర వాహనాలు వెళ్ళే పరిస్థితి కనిపించడం లేదు మరమ్మత్తులు చేసిన రోడ్డు ఉపయోగం లేకుండా పోతుంది. ఏటూర్‌నాగారం ను ండి మంగపేటకు వెళ్ళ డానికి ప్రధాన రహదారి ఇదే ఈబ్రిడ్జి మీదనుండే వెళ్ళాలి, వర్షాకాలం మొదలైందంటే జీడివాగు భూమి లెవల్ కన్నా సుమారు 3నుండి 5ఫీట్లు క్రిందకు ఉంటుంది దీనితో అడవుల్లో వర్షం పడితే ఆనీళ్ళు





ఇక్కడకు చేరి జీడివాగు నుండే ప్రవహిస్తాయి. దీనితో వర్షపునీరు బ్రిడ్జి పైనుండి వెళ్ళడంతో బ్రిడ్జి ధ్వంసమవుతుంది అనేక సార్లు ఈరోడ్డు మీదుగానే గతంలో పని చేసిన సీఎంలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వెళ్ళిన సందర్బాలు ఉన్నాయి. అయినా ఈబ్రిడ్జికి మాత్రం మోక్షం కలగడం లేదు. బ్రిడ్జి మీద గుంటలు ఏర్పడటంతో నిత్యం ఎదో ఒక ప్రమాధం జరుగుతూనే ఉన్నాయి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు అయినా అధికారులో చలన ం లేదు. ప్రధాన రహదారినే పట్టింకోక పోతే మారుమూల గ్రామాల్లో రోడ్ల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికే అనేక మంది వాహనదారుల ప్రాణాలు కోల్పోయారు ఇంక్కెంత మంది ప్రాణాలు కోల్పోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి తాత్కాలికంగా మరమ్మత్తులు చేయకుండా పర్మినెంట్‌గా పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పించిన వైద్యులు
దోమలు, ఈగలు పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి
జిల్లా ఏయిడ్స్, టిబి, లెప్రసీ జిల్లా ఇంచార్జీ
బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డా. పోరిక రవీందర్ నాయక్

**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఏయిడ్స్, లెప్రసీ, టిబి, బ్లడ్ బ్యాంకు ఆఫీసర్ డా. పోరిక రవీందర్ నాయక్ అన్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొడిశాల పీహెచ్‌సిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల సేవా భావంతో ఉండాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభం ఐనందున ఈ సీజన్‌లో వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలను నియంత్రించాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని, వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, సకాలంలో రక్త పరీక్షలు చేయాలని వైద్యాధికారి డా. గౌతంకి సూచనలు ఇవ్వడం జరిగింది. ల్యాబ్ మరియు ఫార్మసీ లను సందర్శించడం జరిగింది.



అనంతరం కొడిశాలలోని ఆశ్రమ పాఠశాలలోని పిల్లలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధుల గురించి అవగాహన సదస్సు నిర్వహించి, వారికి ఆరోగ్య సూత్రాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. గౌతం, జిల్లా మలేరియా అసిస్టెంట్ ఆఫీసర్ దుర్గారావు, ఏఎన్ఎం అనురాధ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రమాధం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చు ంచుపల్లిలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృంధం

మంగపేట జూలై4, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శనిగకుంట గ్రామంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృంధం రావడం జరిగింది. ఇక్కడి గ్రామాల్లోని ప్రజలందరికీ అత్యవసర పరిస్థితులు జరిగిన సమయంలో ప్రజలకు తగిన సూచనలు సలమాలు అందించారు. అనుకోకుండా ప్రమాధాలు అగ్ని ప్రమాధం సంభవించి నప్పుడు ఏవిధంగా వ్యవహరించాలి, వర్షాకాలంలో వర్షంపడి పిడుగులు పడిన సమయంలో అదే విధంగా ఇంటిలో గ్యాస్ సిలేండర్ పేలిన సమయంలో వరదలు వచ్చిన సమయంలో ఏవిధంగా పాము లేదా తేలు కరిచిన సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి అదే విధంగా సంబందిత ప్రభుత్వ అధికారులకు సమాచారం ఎలా అందించాలని వారికి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో వైధ్యురాలు యమున, ఎంపీడిఓ తహాశీల్ధార్, ఎస్ఐ, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**వైధ్య శిభిరం.....**అదే విధంగా చుంచుపల్లి వైధ్యాధికారి యమున ఆధ్వర్యంలో మేడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది గ్రామ ప్రజలకు అందరికీ ఈవర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది వారికి వైధ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈకార్యక్రమంలో వైధ్య బృధం పాల్గొన్నారు.

## గుడి పొలం హద్దుల ఏర్పాటు

**మంగపేట జూలై4, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామికి సంబందించిన తాడ్వాయి మండలం కాటాపురం శివారులో ఉప్పుకుంటలో గల 26ఎకరాల 5గుంటల భూమిని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భూ సర్వేని మల్లూరు ఆలయ కార్యనిర్వాహక అధికారి మహేష్ భూసర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని ఇఓ తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది భూమి కౌలుకు తీసుకున్న రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## తాహాశీల్దార్‌ని సస్పెండ్ చేయాలి

జిఎస్పీ రాష్ట్రకార్యదర్శి పూనెం సాయి



**వెంకటాపురం(నూగూరు),జూలై04,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్ధానిక అర్‌అండ్‌బి అతిధినివాసం అవరణలో గురువారం నాడు గోండ్వానా సంక్షేమ పరిషత్(జీఎస్పి) ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిఎస్పి రాష్ట్రకార్యదర్శి పూనెం సాయి హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీలో పనిచేస్తున్న అధికారులు చట్టాలకి లోబడి పనిచేయాలని కాని మండలంలో విధులు నిర్వర్తిస్తున్న తాహాశీల్ధార్ చట్టాలను వలస గిరిజనేతురులకి దారదత్తం చేస్తు చట్టాల అమలులో అలసత్వం వహిస్తున్న తాహాశీల్దార్‌ని సస్పెండ్ చేయాలని అయన డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టం ద్వారా ఎన్ని ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేశారు అని అడుగుతుంటే కాలయాపన చేస్తున్నారు అలాగే అలాగే ఆదివాసీ సంఘాలను కించపరిచే విధంగా అధికారులు వ్యవరించడం పట్ల అయన అసహనం వ్యక్తం చేశారు.చట్టాలను ఉల్లంఘిస్తుంటే నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవరించడం ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఇటువంటి తాహాశీల్దార్‌ని మైదానప్రాంతాలకి బదిలి చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పూనెం మునేశ్వరావు,యాలం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారి భవ్యశ్రీ



**వెంకటాపురం(నూగూరు),జూలై04,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వీరభధ్రవరం,ముకునూరుపాలెం,ముత్తారం,ఎదిరకాలనీ గ్రామాల్లో ఎదిర వైద్యశాలకి చెందిన సిబ్బంది వచ్చే కాలాన్ని దృష్టిలో ఉంచుకోని మలేరియా పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈపరీక్షలో భాగంగా వీరభధ్రవరంలో 27 మంది,ముకునూరుపాలెంలో 34 మంది,ముత్తారంలో 45 మందికి ఆర్‌డిటి పరీక్షలు నిర్వహించగా అందరికి నెగిటివ్‌గానే వచ్చింది అని తెలిపారు. ఈసందర్భంగా వైద్యాధికారి భవ్యశ్రీ మాట్లాడుతూ వచ్చేది వానకాలం కావడంతో సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి అని ఈకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టు ప్రక్కల నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవడంతోపాటు త్రాగేనీరు కాచిచల్లార్చినది కాని శుద్దిచేసిన నీరు తాగాలని సూచించారు.గ్రామాల్లో చదుకున్న యువత ఇలాంటి విషయాలపై అవగహన కలిగి ఇతరులకి తెలియజేయాలని వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాదులు దూరం అవుతాయి అన్నారు. ఈకార్యక్రమంలో అమెతోపాటు వైద్యధికారి కిరణ్,స్ధానిక సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకుల వేలం పాటలను రద్దు చేయాలి

### ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ధర్నా

భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త)

దేశంలోని బొగ్గు బ్లాకులను వేలం వేయటాన్ని నిలుపుదల చేయాలని, అట్టి బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని జీఎం కార్యాలయం ముందు రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు జీఎం కార్యాలయం ముందు ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. అనంతరం జీఎం సయ్యద్ హబీబ్‌హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోగ బుచ్చయ్య మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 60 బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేసి ప్రవేట్ సంస్థలకు అప్పగించటం కోసం కుట్ర చేసి వేలం పాట నిర్వహించిందన్నారు. గనుల ప్రవేటీకరణ మూలంగా అనేక మంది ఉద్యోగాలు కోల్పోవటం జరుగుతుందని, ఉత్తర తెలంగాణలోని ఏకైక భారీ పరిశ్రమ అయిన సింగరేణికి తెలంగాణలోని బ్లాకులను కేటాయించాలన్నారు. వేలం పాటల మూలంగా రానున్న రోజులలో సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ఇప్పటికే సింగరేణి సంస్థపై ప్రత్యక్షంగా, పరోక్షంగా



ఎంతో మంది బతుకుతున్నారని, రానున్న రోజులలో గనులు లేకుంటే మనుగడ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు అపార అనుభవం ఉన్నందున బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని గత కొంత కాలంగా ఐఎన్‌టియుసి కోరుతుందని, కేంద్ర ప్రభుత్వం వేలం పాట విధా నాలను రద్దు చేసి సింగరేణికి ఇవ్వాలని జోగ బుచ్చయ్య కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు బి మధుకర్‌రెడ్డి, బి రాములు, బొడ్డు అశోక్, రాజి రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, శేషారత్నం, పొనగంటి క్రిష్ణ, బండి శ్రీనివాస్, శంకర్, నవీన్‌కుమార్, ఆయా గనుల ఫిట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల అవగాహన, మరియు గంజా యి సేవిస్తూ పట్టుబడిన వారికి భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటా ్లడుతూ..జిల్లాలో గంజాయి నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, గంజాయి రవాణా చేసే ముఠాలపై కఠిన చర్యలు తప్పవని, గంజాయి నియంత్రణకు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేశామని, జిల్లాకు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ లోని గడ్చిరోలి, చంద్రపూర్, బీజాపూర్ నుంచి గంజాయి రవాణా అయ్యే అవకాశం ఉందని, జిల్లా టాస్కోర్స్ టీంలు గంజాయి రవాణా దారులకు చెక్‌పెడతాయని, పేర్కొన్నారు. పదే పదే నేరాలకు పాల్పడుతూ, గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఎస్పి కిరణ్ గారు హెచ్చరించారు. యువత డ్రగ్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దనే ఉద్దేశంతో ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న గంజాయి రవాణా, సేవించేవారు. తప్పనిసరిగా తమ కుటుంబం కోసం మారాలని, మత్తు పదార్థాలకు బానిసలై ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా నేరాలు చేసే అవకాశం ఉందన్నారు. గంజాయి ఇతర



మత్తు పదార్థాల బారినపడిన యువకులు మంచి మార్గంలో నడుచుకోవడానికి కౌన్సిలింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెడు వ్యసనాలను దూరం చేసుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని, లేని పక్షంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎవరైనా గంజాయికి అలవాటుపడిన వారు ఉంటే వారి వివరాలు తెలియజేయాలని, సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ అన్నారు. గంజాయి అక్రమరవాణకు పాల్పడడం, మత్తుపదార్థాల వినియోగించే వారిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పి ఏ.సంపత్ రావు, భూపాలపల్లి సీఐ డి.నరేష్ కుమార్, చిట్యాల సిఐ డి.మల్లేష్, ఎస్సైలు సుధాకర్, సాంబమూర్తి, రవికుమార్, అశోక్, ప్రసాద్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానుకోటను హరితవనంగా మార్చాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,జూలై4,(ప్రభాతవార్త)

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మానుకోటను హరితవనంగా మార్చాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వన మహోత్సవ లక్ష్యాలను జిల్లాలో వందశాతం పూర్తిచేయాలన్నారు. శాఖల వారిగా ప్రణాళికలు రూపొందించి మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి ప్లాంటేషన్ పూర్తి అయిన తర్వాత వివరాలను పోర్టల్‌లో నమోదు చేయా లన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను నాటి జిల్లాను హరితవనంగా మార్చాలన్నారు. ఆయా శాఖలు



సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. జిల్లాలో అన్నిశాఖలు, మున్సిపల్ పరిధిలో కలిపి 46లక్షల 75వేల వన మహోత్సవం లక్ష్యం ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లేనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, డిఎఫ్ఒ విశాల్, ఆయాశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వారు వచ్చిందే వేళ...!

### -సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు
### -ఇబ్బంది పడుతున్న రైతులు, ప్రజలు

పరకాల- (ప్రభాతవార్త):



పరకాల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది వారు వచ్చిందే వేళగా మారింది. గత కొంత కాలంగా కార్యాలయంలో ఒక్కరు కూడా సమయపాలన పాటించడం లేదు. గురువారం ఉదయం 11 గంటలు దాటిన సిబ్బంది సైతం హాజరుకాలేదు. ప్రతి రోజు సమయపాలన పాటించకపోవడం రెవెన్యూ సిబ్బందికి అలవాటుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు తమ వ్యవసాయ భూములను క్రయ విక్రయాలు జరిపి రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుక్ చేసుకొని కార్యాలయం వద్ద గంటల తరబడి వేచి చూడవలసిన దుస్థితి నెలకొంది. ప్రజల, రైతుల సమస్యలను గాలికి వదిలేసి అధికారులు తమకు నచ్చిన వేళల్లో కార్యాలయానికి హాజరువుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గురువారం అధికారులు 11 గంటలు దాటిన హాజరు కాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలుకోరుతున్నారు.

## ములుగుకు రామప్ప సమ్మక్క సారలమ్మ జిల్లాగా పేరు పెట్టాలి

ములుగు, జూలై 4, (ప్రభాతవార్త :

ములుగు జిల్లా పేరును చారిత్రక ప్రసిద్ధి గాంచిన రామప్ప దేవాలయం రామప్ప సమ్మక్క సారలమ్మ అని నామకరణం చేయాలని రామప్ప పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ములుగు జిల్లాకు సమ్మక్క సార లమ్మ పేరును గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన నేప థ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న క్రమంలో పత్రికల ద్వారా తెలుసుకున్నామని తెలిపారు. రామప్ప పేరును చేర్చితే బాగుంటుందని రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, కో కన్వీనర్ పిల్లలమర్రి రాము కలెక్టర్‌ను కోరారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆదర్శప్రాయుడు

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూమికోసం, భుక్తికోసం, విముక్తి పోరాడిన మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినగానే మొట్టమొదట గుర్తుకొచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్యనేనని ఆయన పేర్కొన్నారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడని, వరంగల్ జిల్లాలో సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆద్యుదయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోశారని వారి ఆశయాలను నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బీసీ సంక్షేమ అధికారి శైలజ, బిసి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు రుణపడి ఉంటాం

### -జడ్పీటిసి గుడాల అరుణ శ్రీనివాస్‌ను సన్మానించిన కలెక్టర్, ఎమ్మెల్యే

కాళేశ్వరం, జూలై 4, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల మాజీ జెడ్పీటిసి గుడాల అరుణ శ్రీనివాస్‌ను గురువారం నాడు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా సన్మానించారు. అనంతరం గుడాల అరుణ మాట్లాడుతూ 2019 నుండి ఐదు సంవత్సరాల పాటు మండల పరిధిలోని ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు ఐటి శాఖ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి సోదరుడైనటువంటి శ్రీపాదరావు ట్రస్టు చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబుకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. 5సంవత్సరాల కాలంపాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాతో వెన్నంటి నడిచిన కార్యకర్తలను ప్రజలను ఎన్నో ప్రలోభాలు ఇబ్బందులకు గురిచేసిన వెనకడుగు వేయకుండా మాతో నడిచి మా వెంటే ఉన్నటువంటి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప సమ్మక్క సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని కలెక్టర్‌కు వినతి

ములుగు, జూలై 4, (ప్రభాతవార్త :



ములుగు జిల్లా కు రామప్ప సమ్మక్క సార లమ్మ జిల్లాగా నామ కరణం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌కు రామప్ప పరిరక్షణ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, కో కన్వీనర్ పిల్లలమర్రి రాములు గురువారం కలెక్టర్ చాంబర్‌లో వినతి పత్రం అందజేశారు.

# ఓరగల్లు అభివృద్ధికి కార్యాచరణ

## యుద్ధ ప్రతిపాదికన అభివృద్ధి పనులు

### ప్రజాప్రతినిధులతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి సమీక్ష



*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*


వరంగల్ జిల్లా ప్రగతికి కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తామని అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్ఆర్ భూసేకరణ, ఓఆర్ఆర్ అలైన్మెంట్, వరంగల్ మాస్టర్ ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై హైదరాబాద్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఆధ్వర్యంలో గురువారం ఆరు గంటలపాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు కోసం చేపట్టే భూసేకరణలో ఇండ్లు, భూమి కోల్పోయిన వారిని ఆదుకోవాలని అధికారులను ఆదేశాంచారు. వరంగల్ జీహెచ్‌ఎంపీలో అమలు చేస్తున్న విధానాలను అధికారులు అధ్యయనం చేయాలని సూచించారు. 2050ని దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగరాభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. నగర అభివృద్ధి పెట్టుకుని 'కూడా' పరిధిని విస్తరించాలని సూచించారు. వరంగల్ ఎంజీఎంలో సమస్యలను పరిష్కరించాలన్నారు. తెలంగాణ ఉనికికి మారుపేరుగా నిలిచే కాళోజి కళాక్షేత్రం పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. వరంగల్ అభివృద్ధిపై సుదీర్ఘంగా ఆరుగంటల పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. మరోసారి సమావేశమయ్యే నాటికి ఆయా శాఖల అధికారులు పూర్త సమాచారంతో రావాలని మంత్రులు ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాశ్, బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సత్యశారదా, పీ.ప్రవీణ్య, మునిసిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలకు గురవుతున్న దేశాయిపేట ఎస్సీ, ప్రభుత్వ భూములు

### బాధితులు మొర పెట్టుకున్నా పట్టించుకోని కలెక్టర్, ఉన్నతాధికారులు

*పోచమ్మ మైదాన్, జులై 04, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలోని 13వ డివిజన్‌లోని దేశాయిపేట గ్రామంలో వైయస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రాష్ట్ర ప్రభుత్వం 306, 308 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూముల్లో కొంతభాగాన్ని లేఅవుట్ చేసి ఆ భూములను ఇందిరా గాంధీ పథకం కింద ఎస్సీలకు, వికలాంగులకు మూడున్నర ఎకరాలను కేటాయించారు. 306, 308 సర్వే నెంబర్‌లో గల భూములను కొంతమంది దళారులు, రాజకీయ నాయకుల అండదండలతో అధికారాన్ని అడ్డు పెట్టుకుని 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు





ఆరోపిస్తున్నారు. ఈ కబ్జాలపై నిరంతరం పోరాడుతూ ఎప్పటికపుడు ఫిర్యాదు పత్రాలను కలెక్టర్, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మాదిగ హక్కుల సంఘం అధ్యక్షులు భరతపురం జాన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ భూముల్లో కొన్ని పట్టాలు వైయస్.రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా తీసుకున్నామని, భర్తపురం నిరీక్షణ భర్త పేరు (జాన్) కొమరయ్య భూమి కబ్జా చేసి చుట్టూ ప్రహారి గోడ నిర్మిస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి పట్టాదారులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వరంగల్ బిఎస్‌పి తూర్పు అధ్యక్షులు జన్ను అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

# బడిబాట పట్టిన కలెక్టర్

### -విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్న జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.

*ములుగు జిల్లా ప్రభాతవార్త:*

ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతున్న ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వ్యవస్థకు పటిష్ట పునాదులు వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విద్యార్థుల ప్రవేశాలు సంఖ్య పెంచడానికి, సర్కారు పాఠశాలల్లో నూతన విద్యార్థుల ప్రవేశాలు సంఖ్య పెంచడానికి, సర్కారు పాఠశాలల్లో అందిస్తున్న విద్యావిధానాన్ని తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర విద్యా శాఖ అధికారులు జూన్ 6వ తేదీ నుండి 19 వరకు ఆచార్య జయ శంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా 1480 మంది విద్యార్థులు మాత్రమే ఒకటో తరగతి ప్రవేశాలు నమోదు చేసుకున్నారంటే బడిబాట కార్యక్రమం నామమాత్రంగా నిర్వహించినట్లు స్పష్టం అవుతుంది. ములుగు జిల్లా విద్యా వ్యవస్థను





పటిష్టం చేసే దిశగా జిల్లా కలెక్టర్ దివాకట్ టీఎస్ ముందుకు కదిలారు బుధవారం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని జనగ్నపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సారంగపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పనతో పాటు పాఠశాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సర్వన్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ఐ విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి పనులపై కలెక్టర్ ఫోకస్

*ములుగు జిల్లా ప్రభాతవార్త:*

మొదటి పేజి తరువాయి

ములుగు జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు అవ సరమైన భూ సేకరణ దిశగా దృష్టి సారించారు. పలు శాఖల అధి కారులతో సమీక్షలు జరుపుతూ వేగవంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే జగన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సారంగపల్లిలో కేంద్రీయ విశ్వవిద్యాలయం కొరకు 6 ఎకరాల స్థల పరిశీలన చేశారు. అనంతరం చిన్నగుంటూరులప్లిలో సమీకృత గురుకుల విద్యాసంస్థల ఏర్పాటు కోసం అవసరమైన 20 ఎకరాల స్థల పరిశీలన చేశారు. ఇంచర్లలో ఫుడ్ ప్రాసేసింగ్ జోన్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

### -గట్టమ్మ ఏకో పార్క్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు జిల్లాలో ఎర్రి గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్క్‌లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏకో పార్క్ పనుల వివరాలను, వన మహోత్సవం కార్యక్రమంలో పార్క్‌లో ఒకే రోజు 10 వేల మొక్క లను నాటే కార్యక్రమ వివరాలను, ప్లాంటేషన్ వివరాలను తదితర అంశాలను జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా కలెక్టర్‌కు వివరించారు.






# మార్కెట్ కమిటి చైర్మన్‌గా పాలాయి శ్రీనివాస్

*నర్సంపేట, జులై 4, ప్రభాతవార్త*



నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాలాయి శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా శాఖమూరి హరిబాబు, డైరెక్టర్లుగా పొల్లు రమేష్, కొల్లూరి మదూకర్, చీర అశోక్, కోరె కుమారస్వామి, హింగె రామా రావు, చెల్పూరి జ్యోతి, అజ్మీర దంజ్యా నాయక్, డక్క శ్రీనివాస్, అలాలుద్దిన్ అయూబ్‌ఖాన్‌లతో పాటు గట్టి సారంగపాణి, వామిశెట్టి ప్రభాకర్, బండారి దామోదర్‌లతో పాటు దుగ్గొండి సొసైటి చైర్మన్ నియ మితుల య్యారు. కాగా పాలాయి శ్రీనివాస్ గతంలో 2005 నుంచి రెండు పర్యాయాలు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వ హించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు పాలాయి శ్రీనివాస్‌ను ప్రభుత్వం మార్కెట్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న కాలంలోనే నర్సంపేట మార్కెట్ ఎంతో అభివృద్ధి చెందింది. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరి చేయించి గోడౌన్స్‌ను నిర్మించారు. శ్రీనివాస్ ఎన్నిక పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దొడ్డికొమురయ్య జీవిత చరిత్ర నేటితరానికి స్ఫూర్తిదాయకం

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణరైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన దొడ్డికొమురయ్య జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డికొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హాజరై ముందుగా దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డికొమురయ్య జనగామ జిల్లా వాస్తవ్యుడని, ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన దొడ్డికొమురయ్య చేసిన త్యాగాలను పోరాటాలను ప్రభుత్వం గుర్తించి ఈ రోజు రాష్ట్రమంతా పెద్దఎత్తున కార్యక్రమం చేపట్టిందన్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజాం సంస్థానంలోని ప్రజలకు స్వేచ్ఛ లేకుండాపోవడంతో వెట్టిచాకిరి, దోపిడికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డికొమురయ్య తొలి అమరుడు అని ఆయన చేసిన త్యాగం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మొదటి అధ్యాయమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, వివిధ శాఖలకు చెందినఅధికారులు, కుర్మ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నార్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటి

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటిని రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇంచార్జ్ ఏకు శంకర్ ఆద్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.గ్రామ నిర్మాణ కమిటి అద్యక్షుడిగా శనిగరపు మహేందర్,ఉపాద్యక్షులుగా మచ్చ పోచయ్య మాదిగ,రవిందర్ మాదిగ,కార్యదర్శి శనిగరపు వేణు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం అయన మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ గ్రామాన నూతన కమిటిలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న మాదిగ మాదిగ ఉప కులాల నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో కార్యదర్శులు సతమతం

- పని, ఆర్థికభారంతో అవస్థలు
- అప్పులుతెచ్చి జీపీల నిర్వహణ
- పెండింగ్‌లో అన్నిరకాల బిల్లులు
- పట్టించుకోని స్పెషలాఫీసర్లు

రఘునాథపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) : గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం, జీపీలను ఆదర్శంగా, హరితగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషిచేస్తున్నారు. గ్రామసమస్యలను పరిష్కరిస్తు ముందుకెళ్లుతున్న కార్యదర్శుల బతుకులు మాత్రం భారంగా మారాయి. ప్రధానంగా వారికి ఆర్థికపరమైన అంశాలు అప్పగించడంతో అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, జనవరి 30తో గ్రామాల్లో సర్పంచ్‌ల పాలన పూర్తయిన తరువాత స్పెషల్ ఆఫీసర్లకు ఫిబ్రవరి 1నుంచి పాలన బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కాగా, స్పెషల్ ఆఫీసర్లు నామమాత్రంగా విధులు నిర్వర్తించడంతో కార్యదర్శులపైనే పనిభారం పడుతోంది. ఆపై బిల్లులన్నీ పెండింగ్‌లో ఉండడంతో వారికి తలనొప్పిగా మారింది. రఘునాథపల్లి మండలంలోని 36గ్రామపంచాయతీలు ఉన్నాయి. కాగా, ఒక గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులు 1 గ్రేడ్ 2 కారనయదర్శులు, 1గ్రేడ్ 3కార్యదర్శులు 1మంది గ్రేడ్-4కార్యదర్శులు, 23మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, 3మంది ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు ఏడుగురు పనిచేస్తున్నారు. కాగా, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్‌ఎఫ్సీ), 15వ ఆర్థికసంఘం నిధులపైనే ఆధారపడి గ్రామపంచాయతీ పాలన నడుస్తోంది. ఐతే 2022 ఆగస్టు నుంచి ఎస్‌ఎఫ్సీ నిధులు మంజూరు కాలేదు. 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రాకపోవడంతో ఆర్థికభారం పడి అప్పుల పాలవుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు రాక గ్రామపంచాయతీ సిబ్బందికి సుమారు ఏడాది కాలంగా వేతనాలు రాకపోవడంతో వారు కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు. మాజీసర్పంచ్‌లు పెండింగ్ బిల్లులు మంజూరుపై ఒత్తిడి చేస్తున్నారు. గ్రామాల్లోసీసీ చార్జీలు, ట్రాక్టర్ల ఈఎంఐలు పెండింగ్‌లోనే ఉన్నాయి.

**-పేరుకే స్పెషల్ ఆఫీసర్లు..:** సర్పంచ్ పదవీకాలం ముగిసిన తరువాత స్పెషల్ ఆఫీసర్లుగా గెజిటెడ్ అధికారులకు ఫిబ్రవరి 1నుంచి బాధ్యతలు అప్పగించారు. ఐతే వారు పెద్దగా పట్టించుకోకపోవడంతో ఆ భారం కూడా కార్యదర్శులపైనే పడుతుంది. బిల్లులు వస్తే స్పెషల్ ఆఫీసర్,కార్యదర్శి సంతకం చేయాల్సి ఉంది. ఇప్పటికైనా కార్యదర్శులు ఖర్చుపెట్టిన డబ్బులు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులతోపాటు జీపీ సిబ్బంది బిల్లులు, ట్రాక్టర్ల ఈఎంఐలు చెల్లించి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కార్యదర్శులు కోరుతున్నారు.

**-కార్యదర్శుల తంటాలు..:** మిషన్‌భగీరథ నీరు సరఫరా ఉండడంలేదని, ఎండకాలంలో ప్రజలు కార్యదర్శులపై ఒత్తిడి తేవడంతో ప్రతీ పంచాయతీలో బోర్లు వేయించడం, పాడైన వాటికి రిపేర్లు చేయించడం వంటి పనులు చేపట్టారు. నీటి ఎద్దడి లేకుండా అన్నిపనులు చేశారు. నర్సరీల ఏర్పాటుకోసం మట్టితోలించడం, విత్తనాలు, ఫర్టిలైజర్స్, గ్రీన్‌షెడ్ వంటివి కార్యదర్శులే తెప్పించారు. ట్రాక్టర్ నిర్వహణ ఖర్చులు, శానిటేషన్ పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం వాటర్ లీకేజీల మరమ్మతులు, విద్యుత్‌దీపాల నిర్వహణ తదితర అనేక సమస్యలతో తమపై ఆర్థికభారం వీటికి తోడు సర్వేలు, ఇతర శాఖలకు సంబంధించిన పనులుకూడా చేయాల్సి వస్తుందని కార్యదర్శులు వాపోతున్నారు.

**- ఆర్థికభారం పడకుండా చూడాలి..: కనకం విజయ్‌కుమార్ (టీపీఎస్ఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు)**



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సమ స్యలు పరిష్కరి స్తున్నాం. కార్యదర్శులపై పని భారంతోపాటు ఆర్థికభారం మోపడం సరికాదు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేసి ఒత్తిడి తగ్గించాలి.

**- పెట్టిన పెట్టుబడి ఇవ్వాలి..: గుజ్జుల మహేష్ (టీపీఎస్ఎఫ్ రఘునాథపల్లి మండల అధ్యక్షులు)**



గ్రామ పాలనకు ఆటంకం కలగొద్దని ఒక్కో కార్యదర్శి గ్రామ పంచా యతీ అవసరాల కోసం వేలాది రూపా యలు ఖర్చుచేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసి కార్యదర్శులపై ఒత్తిడి తగ్గించాలి.

## ఘనంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు

పాలకుర్తి, జూలై 4 (ప్రభాతవార్త) :



బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా గురువారం కేక్ కట్‌చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ ఎండి.మదర్, పార్టీ మండల నాయకులు మాచర్ల ఎల్లయ్య, పాముశ్రీను, నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, మాటూరి యాకయ్య, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, సోషల్‌మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వృథాకావు

రఘునాథపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :



భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన కామ్రేడ్ దొడ్డికొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలో తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డికొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం కార్యాలయంలో దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు భీమగోని చంద్రయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, కాసాని పుల్లయ్య, శాగ సాంబరాజు, కడారి యాదగిరి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్‌మీడియా కోఆర్డినేటర్లు చురుకైన పాత్ర వహించాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, జూలై 4 (ప్రభాతవార్త) : సోషల్‌మీడియా కోఆర్డినేటర్లు చురుకైన పాత్ర వహించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొని సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలుసూచించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. సోషల్‌మీడియా కోఆర్డినేటర్లు గతంలోకంటే ఇక నుంచి చురుకైన పాత్ర వహించాలన్నారు. నాయకులకు సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు మధ్య అంతరం కలుగకుండా చూసే బాధ్యత మాదేనని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలోపెటెం నవీన్, స్టేట్ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ పెండ్యాల వంశీకృష్ణ, సోషల్‌మీడియా స్టేట్ సెక్రటరీ గంధం సతీష్, కోఆర్డినేటర్ పాలకుర్తి అసెంబ్లీ కొండ శ్రీను, రవికుమార్, సమ్మయ్య, బండి రాజేందర్, ప్రదీప్, బత్తుల వెంకన్న, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో దొడ్డికొమురయ్య వర్ధంతి

పాలకుర్తి, జూలై 4 (ప్రభాతవార్త) : పాలకుర్తి మండలకేంద్రంలోని సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ భవనంలో సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య వర్ధంతి సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ దొడ్డికొమురయ్య సాధారణ పేద రైతు కుటుంబంలో పుట్టి తమ అసమాన త్యాగాల ద్వారా పీడిత ప్రజలకోసం నిలబడడం వలన చరిత్రలో అజరామరంగా నిలిచిపోయారన్నారు. విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి కుమారుడు బాబు అరాచకాలకు ఎదురుతిరిగి పోరాటం చేసిన గొప్ప ధైర్యశాలి దొడ్డికొమురయ్య అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు అశోక్‌బాబు, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, బొగ్గారపు లక్ష్మణ్, ఉపేందర్, రాకేష్; రాజేష్ పాల్గొన్నారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## జిల్లా పరిషత్‌సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

జనగామ టౌన్, జూలై 4 (ప్రభాతవార్త) :



జిల్లా ప్రజాపరిషత్ జనగామ కార్యాలయంలో జడ్పీచైర్‌పర్సన్, జిల్లా ప్రాదేశిక సభ్యుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా గురువారం జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన ఆత్మీయ సన్మాన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండలపరిషత్ అధ్యక్షులను పూలమాలలు, మెమెంటోలతో సత్కరించారు. అనంతరం జడ్పీచైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ వారి పదవీకాలంలో జిల్లా అభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియచేశారు. ఐదేళ్ల పదవీకాలం గురించి ఒకరినొకరు తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ ముఖ్యకార్యనిర్వహణాధికారి కె.అనిల్‌కుమార్, ఉపముఖ్య కార్యనిర్వహణ అధికారి డి.సరిత, జడ్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాసకళ్యాణం

పాలకుర్తి, జూలై 4 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాసశివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో చండికసమేత శ్రీసోమేశ్వర స్వామివారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో భి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన శ్రీపతిపల్లి విద్యార్థులు

చిల్పూర్, జూలై 4 (ప్రభాతవార్త) :





చిల్పూర్ మండలం శ్రీపతిపల్లిలో ఉన్న జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల నుంచి 8వ తరగతి రొయ్యల రక్షిత 400 మీటర్స్, అండర్ 12ఏజ్ లోపు రన్నింగ్ విభాగంలో 6వ తరగతి నుంచి చెట్టబోయిన శివకుమార్, లాంగ్‌జంప్ అండర్ 10ఏజ్ విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 7న జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో గచ్చిబౌలి స్టేడియంలో పాల్గొననున్నారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తోటి విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సంపేటలో విద్యాసంస్థల బందు విజయవంతం



నర్సంపేట, జులై 4, ప్రభాతవార్త

ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబివిఎస్ఎఫ్, పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు నర్సంపేటలో విద్యాసంస్థల బందు విజయవంతం చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, ఏబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ అసమర్థ ఎన్డీఏను రద్దు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పేపర్ ఆందోళన జరుగుతున్నప్పటికీ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇటీవల నెట్ నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పిహెచ్డి ఆడ్మిషన్ కోసం ఇటీవల ఆమోదించిన నైట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. టిఐఎస్ఎస్ ముంబై ఐఐటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వరకు విద్యార్థి నాయకులపై అక్రమ కేసుల్లో నిర్భందాలు యూనివర్శిటీలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజా అణిచివేత విధానాలు మానుకోవాలని అన్నారు. కేంద్రప్రభుత్వం నిర్వహించే పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ స్టాలిన్, పాలక పవన్, తరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు గొర్రె చందు, ఎస్ కిరణ్, ఏబివిఎస్ఎఫ్ ప్రశాంత్, వినోద్, శ్రీకాంత్, పిడిఎస్‌యు రవీందర్, కృష్ణకర్, విష్ణు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో....

మండల వ్యాప్తంగా విద్యా సంస్థలు విజయవంతంగా బందు కొనసాగినట్లు వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బోడ శ్రీకాంత్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు భూక్య శరత్‌నాయక్, ఎస్ఎఫ్ః మండల సెక్రటరీ బానోతు వినోద్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షలను వెంటనే రద్దు చేయాలని, వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎన్‌టీఏను రద్దు చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు కూడా విద్యార్థుల పక్షాన ఏమాత్రం మాట్లాడని కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పలు సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న ఏబీవీపీ గుండాల అరాచకాలను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ టౌన్ అధ్యక్షులు చల్ల చందురెడ్డి, గ్రామ అద్యక్షులు బానోతు రవికుమార్, అఖిల్, బోడ భాస్కర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బానోతు శ్రీకాంత్, శేఖర్, సునీల్, సంతోష్, శ్రీకాంత్, గణేష్, వంశీ, నరేష్, నవీన్‌లు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## జనావాసాల్లో వద్దు అడవిలో బ్రతకడం ముద్దు

**-జనావాసాల్లో ఉన్న నాగుపామును పట్టిన రమేష్**

**-అభినందించిన గ్రామస్తులు**

**-నాగుపామును అడవిలో వదిలేసిన రమేష్**

నల్లబెల్లి, జులై 4, ప్రభాతవార్త



జనావాసాల్లో తిరుగుతూ జనాల ప్రాణం తీయడంతో పాటు జనాల చేతిలో ప్రాణాలు కోల్పోతున్న సర్పాలను జనావాసాల్లో వద్దు అడవిలో జీవించడం ముద్దు అనే నినాదంతో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పిట్టల రమేష్ అనే వ్యక్తి తరచూ అందరికీ అందుబాటులో ఉంటూ ఎక్కడ పాము కనిపించిన ఆ పామును తెలివిగా బంధించి ఇటు ప్రజలకు హాని కలగకుండా అటు ఆ సర్పానికి హాని కలగకుండా తీసుకువెళ్లి అడవిలో వదిలివేస్తాడు. అలా పలుమార్లు జరిగింది. నల్లబెల్లి మండల కేంద్రంలోని గురువారం పోడేటి సామ్యూల్ ఇంటి పరిసరాల్లో నాగుపాము పిల్ల(నల్ల త్రాచు) (బ్లాక్ కోబ్రా) భయంకరమైన విష సర్పం కనిపించడంతో సమీప ప్రజలు భయభ్రాంతులకు గురై రమేష్‌కు సమాచారం అందించడంతో ఆ సర్పం ఉన్న చోటుకు చేరుకొని తెలివిగా ఓ డబ్బాలో బంధించాడు. అనంతరం దానిని సమీప గుట్ట చెరువు అడవిలో వదిలేశాడు. పామును చంపడం తనకు నచ్చదని అదేవిధంగా పాముల ద్వారా ప్రజలకు హాని కలిగించడం కూడా మంచిది కాదని గుర్తించి ఇలా పాములు కనిపించినప్పుడల్లా వాటిని పట్టుకొని బంధించి అడవిలో వదిలేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇలా సర్పాల నుండి ప్రజలకు ప్రజల నుండి సర్పాలకు ప్రాణహాని జరగకుండా జనావాసాల్లో సర్పాలు ఉండకుండా అడవిలో వదిలేస్తానని ఆయన తెలియజేశారు. ఇలా ధైర్య సాహసాలు ప్రదర్శించి చాకచక్యంగా నాగుపాము(నల్ల త్రాచు) (బ్లాక్ కోబ్రా) పిల్లను డబ్బాలో బందించి అడవిలో వదిలేసిన పిట్టల రమేష్‌ను గ్రామస్తులు అభినందించారు.

## నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నర్సంపేట ఎసిపి

నెక్కొండ, జులై 4, ప్రభాతవార్త

నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు.. అందుబాటులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. జులై 1 నుంచి అమలైన కొత్త చట్టాల గురించి వివరించారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను విజిట్ చేశారు. అదేవిధంగా నెక్కొండ మండలంలోని సస్పెక్ట్ మరియు రౌడీ షీట్లను వారి యొక్క మూమెంట్ పైన నిఘా పెట్టాలని, వారు ఏ ఇతర నేరాల చేస్తే వారిపై కేసులు నమోదు చేసి పెట్టాలని అదేవిధంగా పాత కేసులను త్వరితగా పూర్తి చేయాలని కొత్త చట్టాలను అందరికీ తెలిసే విధంగా అవగాహన కల్పించాలని చివరగా సిబ్బందికి వచ్చే వారితో మాట్లాడి వారి యొక్క సమస్యలను త్వరగా పూర్తి చేయాలని తెలియపరిచాలని అన్నారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

దుగ్గొండి, జులై 4, ప్రభాతవార్త

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పాలకులు పట్టించుకోవడం లేదని మండలంలోని గిర్నిబావిలో వరంగల్, నర్సంపేట ప్రధాన రహదారిపై పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్‌మాట్లాడుతూ విద్యారంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి పోరాటాలు చేయాలన్నారు. దేశం, రాష్ట్రంలో విద్యారంగంపై జరుగుతున్న దోపిడిని అరికట్టాలన్నారు. కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్షా పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పేపర్ లీకేజి వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా నీట్ లీకేజ్ పేపర్ బాధ్యులపై బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలన్నారు. కోచింగ్ సెంటర్ల పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లీకేజి చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులను రద్దు చేసి పేపర్ లీకేజి పాల్పడిన వారిపై క్రిమినెల్ కేసులు నమోదు చేయాలన్నారు. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు శివరాత్రి కుమార్, నాయకులు రాజేష్, ఉషా, కిరణ్, శివ, ప్రశాంత్, రవి, మహేందర్, కిరణ్, శ్యామ్, అనిల్, రవి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

దేశవ్యాప్తంగా గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల ఒక్కరోజు బంద్ గురువారం విజయవంతమైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మౌళిక వసతులు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిట్ పరీక్ష నిర్వాహణలో జరిగిన అవకతవకలపై సీబీసీఐడీతో విచారణ చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి నింధితులను కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్నా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించకపోవడం బాదాకరమని మెగా డీఎస్సిని వెంటనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు కేటాయించిన అన్ని వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. కే.రాకేష్, రమేష్, రాజు, మదు, శివ, ప్రసాద్, సుకుమార్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య యత్నానికి కారణమైన ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలి

నల్లబెల్లి, జులై 4, ప్రభాతవార్త



దళిత పోలీస్ అధికారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి వారిని ఒత్తిళ్లకు గురి చేసిన పోలీస్ ఉన్నతాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నారక్కపేట జాతీయ రహదారిపై గురువారం దళిత సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఖమ్మం ఉమ్మడి జిల్లా అశ్వరావుపేట పోలీస్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్న నారక్కపేట గ్రామానికి చెందిన ఎస్ఐ శ్రీరాముల శ్రీను ఇటీవల అధికారుల ఒత్తిళ్లతో మనస్థాపం చెందిన ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు దళిత అధికారుల పట్ల వివక్ష విడనాడాలని వారు పేర్కొన్నారు. ఇలా దళిత రక్షక బటులకే రక్షణ లేకపోవడం బాదాకరమన్నారు. తక్షణమే ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడటానికి కారణమైన సిఐ జితేందర్‌రెడ్డి సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ సంఘటనపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి తక్షణమే విచారణ చేపట్టడంతో పాటు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళత సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఫిజిక్స్ బోధించుటకు దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపురం, జులై 4, ప్రభాతవార్త

ఖానాపురం మండలంలోని బుధరావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఫిజిక్స్ సబ్జెక్ట్ బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పెరుమాండ్ల సుధాకర్ తెలియజేశారు. ఫిజిక్స్ సబ్జెక్టును ఆంగ్ల మాధ్యమంలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు బోధించేందుకు ఎంఎస్సీ ఫిజిక్స్ మరియు బిఈడి అర్హతలు కలిగిన వారు శుక్ర, శనివారాలలో తమ బయోడేటాతో పాటు సర్టిఫికెట్లు, జిరాక్సులతో కళాశాలలో సంప్రదించాలని వీరికి సోమవారం రోజు డెమో తరగతులు నిర్వహించబడతాయని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఉత్సాహంగా సాగుతున్న మహిళా వన మహోత్సవం

చెన్నారావుపేట,జులై 4, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆశాజ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో వన మహోత్సవంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దయాకర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మహిళా సంఘాల సభ్యులు ర్యాలీలు నిర్వహించారని అన్నారు. రంగోలి పోటీలు అవగాహన సదస్సులు జరిగాయని తెలిపారు. అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ సెక్రటరీలు పూర్తి బాధ్యతతో వన మహోత్సవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. సీడ్ బాల్స్ తయారీలో వాటిని వినియోగించడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. ఎంపీఓ శ్రీధర్ రాజు, ఏపిఎం ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, ఈసీ కిషోర్, సీసీలు కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, అంగన్వాడీలు, గ్రామ సంఘ లీడర్లు, మహిళా సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రవేటీకరణ పాపం బీజేపీ, బిఆర్ఎస్‌లదే

**బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి పాల్గోనాలి**

**ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కే రాజ్‌కుమార్**

*భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త*



దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు బ్లాకుల ప్రవేటీకరణ, ఎంఎంఆర్‌డి చట్టం చేసి బొగ్గు బ్లాకుల వేలం వేయటానికి బీజేపీ, బిఆర్ఎస్ కారణమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంపై రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు నిందలు వేస్తూ కాంగ్రెస్ గతంలోనే ప్రవేటీకరణ చేసిందని, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా 2015లో ఎంఎంఆర్‌డి యాక్ట్ తెచ్చి బీజేపీ స్పీడ్‌గా ప్రవేటీకరణ చేసిందని అందులో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న 60 బ్లాకులను వేలానికి టెండర్లు పిలవటం జరిగిందని అన్నారు. ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం 10 నుంచి 300 బ్లాకులను వేలం వేయటం జరిగిందని, ఈ వేలం వేయటాన్ని నిరసిస్తూ 2015, 2016, 2017లలో కార్మిక సంఘాలు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. అందులో భాగంగానే తెలంగాణ నుండి శ్రావనపల్లి బొగ్గు బ్లాకును వేలం వేయటానికి పూనుకున్నారని అన్నారు. పార్లమెంట్‌లో మైనింగ్ యాక్ట్ ప్రవేశపెడితే బిఆర్ఎస్ ప్రభుత్వం దానికి మద్దతు పలికి ఆ బిల్లును పాస్ చేసించిందని, ఎలాంటి అర్హతలు లేని అరబిందో, అవంతిక కంపనీలకు గనులను లీజుకు కట్టబెట్టిన ఘనత బిఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను వేలంలో పాల్గోనకుండా చేసి దొడ్డిదారిన అగ్రిమెంట్ చేసుకొని తన అనుచరులకు టెండర్లను కట్టబెట్టిందని విమర్శించారు. అలాగే మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ నుండి ఎన్నికైన గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గనుల వేలాన్ని హైదరాబాద్‌లోనే వేలం పాటలో పెట్టదాన్ని మండిపడ్డారని, సింగరేణి బ్లాకులను వేలం వేయటం ఆపకుంటే 2023 తర్వాత సింగరేణి మూసివేసే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం పునర్విభజన చట్టం ప్రకారం సింగరేణి గనులను సింగరేణి సంస్థకే కేటాయించే విధంగా చూడాలని కోరారు. బ్లాకుల వేలంను నిరసిస్తూ సీపీఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 15 వరకు దశల వారిగా పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ ప్రసిడెంట్ మాతంగి రాంచందర్, నూకల చంద్రమౌళి, సప్ప కృష్ణమూర్తి, తిరుపతి, హైమద్ తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి**

**పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి**

*భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త*



నీట్ పరీక్షల్లో జరిగిన పేపర్ లీకేజీ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జీచే విచారణ జరిపించాలని, నీట్ పరీక్షను తిరిగి నిర్వహించాలని విద్యార్థి సంఘాల నాయకులు గురువారం విద్యా సంస్థల బంద్‌కు పిలుపు ఇవ్వగా విజయవంతం అయింది. భూపాలపల్లి పట్టణంలోని పలు విద్యా సంస్థలు బంద్‌కు సహకరించి విద్యా సంస్థలను మూసివేశాయి. బంద్‌కు పిలుపు ఇచ్చిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి తదనంతరం విడుదల చేశారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ నీట్ విద్యార్థుల పట్ల దేశ ప్రధాని నరేంద్రమోడి అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపు ఇవ్వటం జరిగిందన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారం చేస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించకుండా కౌన్సిలింగ్‌కు పిలవటాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, మట్టెవాడ సురేష్, కూనూరి భగత్, చిట్యాల అఖిల్, మాతంగి దిలిప్, ఆకుదారి సరోవరం, వినోద్, తిలక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో కేటికే 5వ గని వద్ద నిరసన

*భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త*

గనులను వేలం పాట వేయటాన్ని నిరసిస్తూ భూపాలపల్లి ఏరియాలోని కేటికే5వ గని వద్ద గురువారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం 10 నుంచి 300 బ్లాకులను వేలం వేయటం జరిగిందని, ఈ వేలం వేయటాన్ని నిరసిస్తూ 2015, 2016, 2017లలో కార్మిక సంఘాలు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. అందులో భాగంగానే తెలంగాణ నుండి శ్రావనపల్లి బొగ్గు బ్లాకును వేలం వేయటానికి పూనుకున్నారని అన్నారు. పార్లమెంట్‌లో మైనింగ్ యాక్ట్ ప్రవేశపెడితే బిఆర్ఎస్ ప్రభుత్వం దానికి మద్దతు పలికి ఆ బిల్లును పాస్ చేసించిందని, ఎలాంటి అర్హతలు లేని అరబిందో, అవంతిక కంపనీలకు గనులను లీజుకు కట్టబెట్టిన ఘనత బిఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను వేలంలో పాల్గోనకుండా చేసి దొడ్డిదారిన అగ్రిమెంట్ చేసుకొని తన అనుచరులకు టెండర్లను కట్టబెట్టిందని విమర్శించారు. అలాగే మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ నుండి ఎన్నికైన గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గనుల వేలాన్ని హైదరాబాద్‌లోనే వేలం పాటలో పెట్టదాన్ని మండిపడ్డారని, సింగరేణి బ్లాకులను వేలం వేయటం ఆపకుంటే 2023 తర్వాత సింగరేణి మూసివేసే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం పునర్విభజన చట్టం ప్రకారం సింగరేణి గనులను సింగరేణి సంస్థకే కేటాయించే విధంగా చూడాలని కోరారు. బ్లాకుల వేలంను నిరసిస్తూ సీపీఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 15 వరకు దశల వారిగా పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణమూర్తి, భీమా, సుక్కన్న, కుమారస్వామి, సత్తి, విజేందర్, ఎస్ తిరుపతి, రాయమల్లు, కూరపాటి శ్రీనివాస్, వంశీ, జి శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మదన పోచమ్మకు దారేది...?

*కాళేశ్వరం, జూలై 4, (ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రతి ఏడాది ఆశాడ మాసంలో మధన పోచమ్మ తల్లికి బోనం యాటలతో గ్రామంలోని ప్రజలందరూ కుటుంబ సమేతంగా వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ విషయమంత బాగానే ఉన్నా మధన పోచమ్మకు మొక్కులు చెల్లించడానికి వెళ్లే భక్తులకు దారి లేక పంట చేలా గుండా వెళ్లాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మంజూరి చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఐటి మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటా

**-డీసీసీ ఉపాధ్యక్షులు మంచినీళ్ళ దుర్గయ్య**

*కాళేశ్వరం, జూలై 4, (ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం అన్నారం బుధవారంతో ఎంపీటీసీలా పదవి కాలం ముగియడంతో అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి ప్రధాత అయినటువంటి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో అన్నారం ఎంపీటీసీగా 2019 స్థానిక ఎన్నికల్లో నా మీద ఉన్న అభిమాణంతో ఎంపీటీసీ సభ్యునిగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన అన్నారం, చంద్రుపల్లి, నాగపల్లి, మద్దులపల్లి, పల్గుల కుంట్లం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన అన్నారు. గడిచిన 5 సంవత్సరాలు పదవితో పాటు ప్రతిపక్షంలో కొనసాగానని ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా వీలైనంత వరకు సిసిరోడ్ గ్రాంట్, ఎంపీటీసీ పరిధి గ్రామాలలో అభివృద్ధికి కృషి చేశానని ఆయన అన్నారు. ప్రజాసేవలో భాగంగా ఎల్లవేళల నా ప్రాంత ప్రజలకు తోడునీడగా ఉంటానని మాజీ ఎంపీటీసీ డీసీసీ ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య అన్నారు.

## కాళేశ్వరం ఎంపీటీసీని సన్మానించిన మెంగాని అశోక్

*కాళేశ్వరం, జూలై 4, (ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఎంపీటీసీగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం నాడు కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో ప్రజాసేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు మండల ప్రజా పరిషత్ నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు పదవికి మాత్రమే విరమణ అని ప్రజా సేవకు కాదని నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తీర్చే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గందేసిరి మధుసూదన్, మజీద్ సదర్ సయ్యద్ సమ్మద్, సయ్యద్ ఇమామ్ కావేరి రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ సుల్తాన్, బందేల సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన కమిటీల నియామకం

*భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త*

సేవాలాల్ సేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు మండల కమిటీలను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బానోతు రాజునాయక్ తెలిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని భూపాలపల్లి మండల కమిటీకి అధ్యక్షులుగా కొర్ర శేఖర్‌నాయక్, గణపురం మండల కమిటీ అధ్యక్షులుగా బూక్య పాండు నాయక్‌లను నియిమించనట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సంజీవ నాయక్ ఆదేశాల మేరకు రెండు కమిటీలను నియమించినట్లు తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి మూడు గేదెలు మృతి

*కాటారం, జూలై 4, (ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి మూడు గేదెలు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బాలు, కొమురయ్య, రాజేశ్వర్‌కి చెందిన గేదెలు తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి మృతి చెందాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో గేదే విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుందని, ప్రభుత్వం తరుపున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గాలి, దుమారాలకు గ్రామంలో విద్యుత్ వైర్లు తెగి కిందపడి ఉన్నాయని గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని, వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

**-జిల్లా విద్యాశాఖాధికారి రామారావు**

గార్ల, జూలై4 ప్రభాతవార్త:

10వ తరగతి విద్యార్థులు 10జీపిఏ సాధించుటకు మొదటి నుండియే పటిష్టమైన ప్రణాళికలు వేసుకొని మెరుగైన విద్యనందిస్తు నూరుశాతం ఫలితాలతో పాటు 10జీపిఏ సాధించుటకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముద్దివంచ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఈవిద్యాసంవత్సరం 10వ తరగతి ఫలితాలపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు. గడిచిన 10వ తరగతిలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించినందుకు అభినందించారు. అదే స్ఫూర్తితో వచ్చే యేడాదిలో



నూరుశాతంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంగా కృషి చేయాలని, వెనుకబడిన, నెమ్మదిగా గ్రహించే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహించి వారికి అనుగుణంగా తరగతిగదిలో విద్యాబోధన గావించి వారుకూడ గ్రేడులు సాధించేటట్లు చూడాలన్నారు. విద్యార్థులలో అక్షరదోషాలు, నెమ్మదిగా రాసే విద్యార్థుల విషయంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలో సందర్శిస్తు విద్యార్థుల తల్లిదండ్రులను, గ్రామపెద్దలను కలిసి అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచితపాఠ్య పుస్తకాలు, తదితర విషయాలను తెలిపి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేవిధంగా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. సమయం ఎంతో విలువైనదని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటు చక్కగా చదువుకోవాలని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ సీతారామయ్య, ఉపాధ్యాయులు సీతారాములు, నాగేశ్వరావు, పెంట్యా, నరసింహా, షరీఫ్, రేణుక, జితేందర్, పిఈటి మంగిలాల్, తదితరులున్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఆక్రమణకు గురైన క్రీడాస్థలాన్ని కాపాడాలి

గార్ల, జూలై4 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఆక్రమణకు గురైన క్రీడా స్థలాన్ని సమగ్రంగా సర్వే జరిపి కబ్జా నుండి కాపాడి క్రీడాకారులకు కేటాయించాలని ఎంపిపి భట్టు నాగరాజు రెవిన్యూ అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని క్రీడాకారుల సంఘం ఆద్వర్యంలో తహశీల్దార్ రవీందర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు స్థానిక డిగ్రీకళాశాల సమీపంలోని ప్రభుత్వభూమిని కొందరు ఆక్రమించుకోవడంతో క్రీడాకారులకు క్రీడామైదానం లేక అవస్థలు పడుతున్నారని, అన్నిరకాల క్రీడలలో యువత ముందుంటున్నారని, జాతీయ, రాష్ట్రస్థాయిలో క్రీడలలో ప్రతిభచూపుటకు స్టేడియమైదానం తప్పనిసరి అని సూచించారు. కబ్జాకు గురైన ప్రభుత్వభూమిని సమగ్రంగా సర్వేలు జరిపించి క్రీడాస్థలాన్ని కాపాడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్య నాగేశ్వరావు, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, క్రీడాకారులు శ్రీకాంత్, శ్రీను, నవనీత్, నగేష్, వంశీ, రాకేష్, సాయి, తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

బయ్యారం,జూలై4,ప్రభాతవార్త



ఈ నెల 6న సంగారెడ్డి జిల్లాలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యారంగం బహుళజాతి సంస్థలకు పెట్టుబడిదారులకు, కార్పోరేట్‌లకు లాభాలుగా తెచ్చి పెట్టే రంగంగా తయారైందని ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి సర్కార్ తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020 శ్రామిక వర్గాల పిల్లలకు, పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేదిగా ఉందన్నారు. ఎందరో త్యాగాల పునాదులపై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోబాన్ని ఎదుర్కొంటుందన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులు లేరనే పేరిట 6వేల స్కూళ్లను రద్దు చేసిందని తొలి బడ్జెట్‌లు 20శాతం నిదుల్ని కేటాయించాల్సి ఉండగా కేవలం 7.8శాతం మాత్రమే కేటాయించారని ఈ నిధులు పెరుగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని అందుకు విద్యార్థులు తన భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుటకు జనరల్ కౌన్సిల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్, అభిలాష్, వినేష్, పూర్ణేశ్వర్, భరత్, రహీం పాషా, ప్రకాష్, వినయ్, చరణ్, లోకేష్, హేమంత్, రెహానా, శ్రావణి, అంజుమ్, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరుడు కొమురయ్య

కురవి,జూలై4,ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నాటి నైజాం దొరలను, దేశ్‌ముఖ్ కబంధహస్తాల నుండి తెలంగాణను విముక్తి చేయడానికి బంధూక్ పాటించి నడిపించిన దీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. అతను ఏ లక్ష్యాల కోసమైతే పోరాడాడో లక్ష్యాలు నెరవేరలేదన్నారు. అసమానతలు లేని సమాజం కోసం దొడ్డికొమురయ్య స్పూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, సారయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట మున్సిపాలిటిని అభివృద్ధిపథంలో నడిపిస్తాం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై4,ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటిని అభివృద్ధిపథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని 36వ వార్డులో ఎన్‌డిఆర్‌ఎఫ్ జనరల్ ఫండ్ కింద మంజూరైన రూ.10లక్షలతో సిసిరోడ్ల శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, విజయసారథిరెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ నీరజరెడ్డి, అజయ్‌సారధిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాశరథి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**

మహబూబాబాద్,జూలై4,ప్రభాతవార్త



దాశరథి శతజయంతి ఉత్సవాలను ఈ నెల 22న ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. గురువారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో కవి, రచయిత దేశపతి శ్రీనివాస్‌తో కలసి మాట్లాడుతూ దాశరథి మానుకోట జిల్లా చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన వారని జిల్లా ఖ్యాతిని చాటిని వారి జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాకు చెందని సాహిత్య రచయితల సంఘాలతో చర్చించి నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు మంగళంపల్లి కన్న, వార్డుకౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మండల ప్రత్యేక అధికారిగా కృష్ణమూర్తి

మరిపెడ,జూలై4,ప్రభాతవార్త



మండల ప్రజాపరిషత్ అధికారిగా గురువారం డాక్టర్ ఎం.కృష్ణమూర్తి బాధ్యతలు చేపట్టారు. ఎంపిపి పదవి కాలం ఈ నెల 3తో ముగియడంతో నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. మండల ప్రజాపరిషత్ సిబ్బంది ప్రత్యేక అధికారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపివో ఎడమల పూర్ణచందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

బయ్యారం,జూలై4,ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం బయ్యారంలో విజయవంతం అయిందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తుందన్నారు. నీట్ స్కామ్‌పై త్వరితగతిన విచారణ చేపట్టాలన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో 24లక్షల మంది జీవితాలతో ఎన్‌టిఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందన్నారు. ఇప్పటికైనా పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ నీట్ చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి తక్షణమే రాజీనామ చేయాలన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలమైన కేంద్రప్రభుత్వం విద్యార్థులకు సమాదానం చెప్పాలన్నారు. పేపర్‌లీకేజికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఏను తక్షణమే రద్దు చేస్తూ నైతికంగా దేశ ప్రధాని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, ప్రసాద్, అఖిల్, హేమంత్, జైపాల్, సతీష్, సంతోష్, ప్రశాంత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే



తొర్రూరు,జులై 04,ప్రభాతవార్త

తొర్రూరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన నర్వహించిన సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎక్స్ అఫీషియో మెంబర్ పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి హాజరయ్యారు.సమావేశంలో కమిషనర్ శాంతి కుమార్ మున్సిపాలిటీకి సంబంధించిన నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టారు.ఈ నివేదికపై ఎమ్మెల్యే స్థానిక కౌన్సిలర్లతో సుదీర్ఘంగా చర్చించారు.అలాగే వార్డ్ల వారిగా అభివృద్ధి పనులపై కూడా పాలకమండలితో చర్చించారు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే వార్డులలో 62 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయని మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యేవిధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలన్నారు.సిబ ంది కూడా తక్కువగా ఉండటం వల్ల శానిటేషన్ సిబ ందిని పెంచుటకు గవర్నమెంట్ కు సిఫార్సు చేస్తానన్నారు. రానున్న రోజుల్లో తొర్రూరు ను ఆదర్శ మున్సిపాటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.రోజు రోజుకు తొర్రూరు పట్టణ అభివృద్ధి చెందుతున్నందున హాస్టర్ ప్లాన్ రెడీ చేయుటకు టౌన్ ప్లానింగ్ అధికారి ఆదేశించినారు.మున్సిపాలిటీల్లో అధికారుల కొరత ఉన్నందున గవర్నమెంట్కు సిఫారసు చెసి రెగ్యులర్ అధికారులను నియమించుటకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వార్డ్ల వారీగా 5 లక్షల రూపాయలు మంచినీటి కోసం రెండు లక్షలు ప్రతివార్డ్ ఏడు లక్షలు రూపాయలు కేటాయించామని ఈ ఏడు లక్షల రూపాయలని వార్డ్ అభివృద్ధికి అవసరం ఉన్న మేరకు కేటాయించాలని అన్నారు.అలాగే అమరవీరుల స్థూపం మహనీయుల విగ్రహాలకు సందరీకరణ విషయంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు మున్సిపల్ ఏఈ రంజిత్,మేనేజర్ కట్టా స్వామి,కౌన్సిలర్లు భూసాని రాము,తునం రోజా, తూర్పాటి సంగీత రవి,పేర్ల యమునా జంపా, దారావత్ సనీతజైసింగ్,నరుకుటి గజానంద్, చకిలేలా అలివేలు,దొంగరి రేవతి శంకర్,కర్నె నాగజ్యోతి నాగరాజు,గూగులోత్ వంకర్, కొలుపుల శంకర్,కోఆప్షన్ సభ్యులు,మహమ్మద్ జలీల్,కుర్ర కవిత శ్రీనివాస్,అకౌంటెంట్ శ్రీనివాసరావు సిబ ంది పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వీరుడు దొడ్డి కోమురయ్య



నెల్లికుదురు, జూలై 4, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కోమురయ్య అని తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్యాదవ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి 78వ వర్దంతి వేడుకను నిర్వహించి ఘన నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కోమురయ్య 1927 ఎప్రిల్ 3న తెలంగాణ రాష్ట జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడవెండి గ్రామంలో సాదరణ గొర్రెల పెంపకందారుల కుటుంబంలో జన్మించిన కమ్మునిష్టు పార్టీనాయకుడని,ఆయన విస్నూరు దేశ్ముఖ్లు ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు వెట్టిచాకిరి విముక్తిను వ్యతిరేఖిస్తూ పోరాటం చేసిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి హరీష్,మండల అధ్యక్షులు రాజు,సొసైటీ అధ్యక్షులు వెంకన్న,కులపెద్దగొల్ల యాకయ్య, శ్రీకాంత్,శ్రీశైలం,నరేష్,వీరన్న,ఐలయ్య,కొముర య్య,శేఖర్,రంజిత్,నరేష్,అనీల్,శివ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐఎంఎల్ మాస్లైన్ ఆధ్వర్యంలో**

మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆలేరు,మేచరాజుపల్లి గ్రామాల్లో సిపిఐఎంఎల్ మాస్లైన్ పార్టీ నాయకులు ముంజంపల్లి వీరన్న,బండపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 78వ వర్దంతి వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య,కే శవులు,ఆరుణోదయ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకన్న,అమంద వెంకన్న,ర మేష్,బాబు, రాములు,క్రిష్ణమూర్తి,రామనర్సయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరులో...**

తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్పూర్తితో ఉద్యమించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.అనంతరం జిఎంపిఎస్ మండల నాయకులు బొమ్మరబోయిన వెంకన్న అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పాల్గొని మాట్లాడుతూ,నాడు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో మొదటగా రజాకారుల తూటాలకు ప్రాణాలర్పించిన యోధుడు, అమరుడు దొడ్డి కొమురయ్య అని వారు అన్నారు.పది లక్షల ఎకరాల భూమిని మహనీయుల జయంతులను, వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.దొడ్డి కొమరయ్య చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని,అదేవిధంగా దొడ్డి కొమరయ్య విగ్రహాలను అన్ని జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ తరం యువతకు నాడు జరిగినటువంటి మహాతర పోరాటం,ఆ పోరాటాల ఫలల గురించి తెలవాల్సిన అవసరం ఉందనీ,వారి పోరాటాల గురించి ప్రభుత్వమే సెమినార్లు సదస్సులు నిర్వహించి యువత దృష్టికి తీసుకెళ్లాలని ఆ పోరాట స్పూర్తితోనే ఈనాటి యువతరం వారి హక్కుల సాధనకై చైతన్యంతో పోరాటాలు నిర్వహించాలని వారి సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సర్వి నాగరాజు, ఎర్రబోయిన సంతోష్, రామకృష్ణ, శ్రీను, స్వామి,బొల్లు మురళి,పల్లె సోమయ్య, యాకయ్య,వెంకన్న,సురబోయిన వీరన్న,బొల్లు రాములు,కొల్లూరి యాకయ్య, ఎల్లయ్య, రామచంద్రు,శ్రీశైల్లం,వెంకన్న,కందుల యాకయ్య, ఐలయ్య,చేరాలు,రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మహార్ధశ : ఎమ్మెల్యే

తొర్రూరు,జులై 04,ప్రభాతవార్త

తెంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మహర్ధశ రాబోతుందని రైతులు సమృద్ధిగా పంటలు పండించి ఆర్థికంగా బలోపేతం కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తొర్రూరు ప్రత్యేక మహాజనసభ నిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ మరియు రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరాన 15 వేల రూపాయలు చొప్పున రైతులకు అందివ్వడం జరుగుతుందని అన్నారు.రైతులకు రుణమాఫీ చేయడమే కాకుండా మాఫీ చేసిన రైతులకు రుణాలు అందిస్తూ వ్యవసాయ అధికారుల ద్వారా పంటలకు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు చేరవేస్తూ వ్యవసాయ వ్యవసాయ అధికారులు రైతుల వెన్నంటే ఉంటారని అన్నారు.ఇది రైతు ప్రభుత్వమని రైతులకు అన్ని రకాల పంటలు పండిస్తూ ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం పిఏసిఎస్ చైర్మన్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతులకు అత్యధికంగా రుణాలు అందించి జల్లాలోనే మొదటి స్థానంలో తొర్రూరు సొసైటీ ఉందని జిల్లాలో అత్యదికంగా రైతు రుణమాఫీ పొందారని అన్నారు.సొసైటీ పరిధిలోని ప్రతి ఒక్క రైతుకు రుణాలు అంది ంచడం జరిగిందని అలాగే రైతులకు ఎరువుల విషయంలో ఎక్కడ పొరపాటు లేకుండా రైతులకు మందు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు, డిసిఓ వెంకటేశ్వర్లు,మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్,అసిస్టెంట్ రిజిస్టార్ శీను బాబు,ఇన్చార్జి సీఈవో సంతోష్,సహకార సంఘం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శ

నెల్లికుదురు, జూలై 4, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కోల లచ్చమ్మ,మండలంలోని ఎర్రబెల్లిగూడెం శివారు సొసైటీ తండాకు చెందిన బిలావత్ గోవింద్ నాయక్లు మృతిచెందటంతో కాంగ్రేస్ పార్టీ మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లుతోపాటు పలువురు పార్టీ నాయకులు గురువారం మృతదేహాలను సందర్శించి,పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సినియర్ నాయకులు కిషన్రావు,మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్,మాజీ సర్పంచ్ బండారి మల్లయ్య,నెల్లికుదురు మాజీ ఎంపిటీసి గుగులోతు నరేష్,మండల ఉపాద్యక్షులు ఎచ్ మల్లేష్,రత్తిరాంతండా గ్రామపార్టీ అధ్యక్షులు సురేష్నాయక్,అశోక్రెడ్డి,గుండెబోయిన అశోక్,గుగులోతు చంద్రు,కోల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలసంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా సుధాకర్

నెల్లికుదురు, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మాలసంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా పిర్నాక సుధాకర్ను గ్రామ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కులసంఘం ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే మరళినాయక్ ఆశీస్సులతో,కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి సంపూర్ణ సహాయ సహకారాలతో గ్రామంలో మాలల కమ్యునిటీ హాల్ నిర్మాణం కొరకు కృషిచేస్తామన్నారు. ఉపాధ్యక్షులు కాశమల్ల వెంకటయ్య,పెరుమాండ్ల వెంకన్న,ఎడ్ల వెంకటయ్య,కాశమల్ల సంతోష్,పెరుమాండ్ల మురళి,ఎడ్ల భరత్,గునిగంటి బాలు,మల్లెపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

తొర్రూరు,జులై 04,ప్రభాతవార్త

మాజీ మ ంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు జన్మదిన వేడరుకలను టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం చేపట్టి 60 యూనిట్ల రక్తాన్ని రెడ్క్రాస్ సొసైటీకి సంయుక్తంగా అందజేశారు.అనంతరం 9వ వార్డు కౌన్సిలర్ చకిలేల అలివేణి నాగరాజు,3వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి సంగీత రవి ల ఆధ్వర్యంలో పట్టణంలోని రవి టెంట్హౌస్ వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని,అన్నదానం రక్తదానం రెండు గొప్ప దానాలని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,మాజీ మంత్రి దయన్న చేసిన అభివృద్ధిని నియోజకవర్గ ప్రజలు మరువలేరని అన్నారు.దయన్న పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్ పట్టణ పార్టీ ప్రదాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్,పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,కౌన్సిలర్ ఏన్నమనేని శ్రీనివాసరావు,నాయకులు ధరావత్ జైసింగ్,కర్నే నాగరాజు,వీరభద్రరావు,వీరారెడ్డి,చెకిలేల మణారాజ్,పేర్ల జంపన్న,భూసాని ఉప్పలయ్య,రాయిశెట్టి వెంకన్న,రాయిశెట్టి ఉపేందర్,అశయ్య,మహంకాళి భూపతి,వెంకట్ రెడ్డి,జానార్ధన్ రాజు,పులి వెంకన్న,భీమా నాయక్,సురేష్ నాయక్,అరుణ్ నాయక్,తొర్రూరు మండల,పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు మంగళపల్లి వినయ్,యర్రం రాజు,పల్లె యాకన్న,ఆవుల ఉపేందర్,బొమ్మల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం మీదికి వచ్చిన జన్మధిన వేడుక

### కల్లు,మద్యం సేవించారు,ఇద్దరు వ్యక్తులు మృతి

### మరోకరి పరిస్దితి విషమం




*నర్సింహులపేట, జూలై 4, ప్రభాతవార్త*

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో యువకుని జన్మధిన వేడుక సందర్భంగా చేసుకున్న దావత్‌తో ఇద్దరు మృతిచెందగా,మరోకరి పరిస్దితి విషమంగా ఉన్న విషాద సంఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే స్ధానిక ఎస్సై గుండ్రాతి సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...బోగొజు శ్రావణ్,షేక్ రహీం,తాడూరి ఉపేంద్ర చారితోపాటు మరికొంతమంది యువకులు రామన్నగూడెం గ్రామంలో 10..06..2024న తనతోటి మిత్రుని జన్మధినం సందర్భంగా కల్లు,మద్యం సేవించిన వారం రోజుల తరువాత ఇద్దరు వ్యక్తులు అస్వస్ధకు గురికాగ మహాబాద్ ప్రవేట్ అస్పటల్ నందు చికిత్సపొంది అనంతరం అక్కడినుండి హైద్రాబాద్ యశోద హస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ 03..07..2024న మరణించినట్లు బోగొజు శ్రావణ్ తల్లి జయప్రద మృతుల మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా అస్పత్రి మహాబాద్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మరణానికి సంబందించిన వివరాలు,కారణాలను పొరెనిక్సు ల్యాబ్ రిపోర్డు వివరాల అనంతరం వెల్లడించనున్నట్లు తెలిపారు.

# ప్రేమ వేదింపులు భరించలేక యువతి ఆత్మహత్య

*మరిపెడ,జూలై4,ప్రభాతవార్త*



వివాహితుడి ప్రేమ వేదింపులు భరించలేక మనోవేదనతో యువతి ఆత్మహత్యకు పాల్పడిన విషాధకర సంఘటన మండలంలోని డిఎస్‌ఆర్‌జెండాల తండా పరిధిలోని ఆముదాల గడ్డ తండాలో బుదవారం రాత్రి చోటుచేసుకుంది. స్ధానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భదావత్ అనుష(20) ఇంటర్మీడియట్‌లోనే చదువు ఆపేసి కుటుంబ సభ్యులతో వ్యవసాయ పనులకు వెళ్తుంది. ఈ క్రమంలో అదే తండాకు చెందిన వివాహితుడైన భూక్య సురేష్‌తో పరిచయం ఏర్పడి అదికాస్తా ప్రేమగా మారింది. సురేష్‌కు భార్య,పిల్లలు ఉండడంతో అనూష కుటుంబ సభ్యులు, పెద్దమనుషులు వివాహానికి అంగీకరించలేదు. కొంతకాలంగా సురేష్ అనూషను తనతో కలసి జీవించాలని వేదిస్తున్నాడని మనోవేదనకు గురై ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మా బిడ్డకు మాయ మాటలు చెప్పి లొంగదీసుకున్నాడని అనూష మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు సురేష్ ఇంటి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనను విరమింపచేశారు. తనను ప్రేమ పేరిట నమ్మించి మోసం చేశాడని, తన చావుకు సురేష్ కారణమని అనూష సూసైడ్‌నోట్ రాసి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు మరిపెడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే మండల అభివృద్ధి

*-పరకాల, జులై 4, ప్రభాతవార్త*



అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతోనే మండల అభివృద్ధి సాధ్యమైందని పరకాల ఎంపిపి తక్కల్లపల్లి స్వర్ణలత జీవన్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడివో అంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి స్వర్ణలతను పాలకవర్గాన్ని ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు సహకరించిన ప్రజాప్రతినిదులు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవీ కాలం ముగిసిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపిపిగా ఉన్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో పర్యటించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో సర్పంచ్‌లకు ఎంపిటిసిలకు సమన్వయం చేయడంలో కార్యదర్శులు కీలకపాత్ర వహించారని, కొన్ని సార్లు వ్యత్యాసం వచ్చి ఆవేశాలతో ప్రజా ప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికి అది అభివృద్ధి కోసమేనని వ్యక్తిగతంగా దూషించలేదని అలాంటివి మనసుల నుంచి తొలగించాలని అన్నారు. పార్టీలకతీతంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఎంపిపి ధన్యవాదాలు తెలిపారు.

# సులువైన పద్దతిలో బోధన చేయాలి

### -సిడిపివో భాగ్యలక్ష్మి

*పరకాల, జులై 4, ప్రభాతవార్త*

చిన్నపిల్లల మనసుకు అర్ధమయ్యే విధంగా అంగన్వాడీ టీచర్లు బోధించాలని పరకాల సిడిపివో భాగ్యలక్ష్మి సూచించారు. పట్టణంలోని గణపతి కళాశాల ఆవరణంలో మూడు రోజుల నుంచి అంగన్‌వాడీ టీచర్లకు ప్రీస్కూల్ విధానంపై నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి సిడిపివో భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న పిల్లలకు అర్ధమవుతుందా లేదా అన్న విధానంపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా సులువైన పద్దతిలో వివరించాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు ఆహారం తీసుకునే విధానంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వారు సరైన రీతిలో తింటున్నారా లేదా అంటూ ఎప్పటికప్పుడు గమనించి తల్లిదండ్రులకు, వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి పోషణ అభియాన్ సిబ్బంది సహకారంతో విజయవంతంచేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. ఈ సందర్భంగా శిక్షణకు అవసరమైన సౌకర్యాలకు సహకారం అందించీనందుకు కళాశాల అధినేత చందుపట్ల నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు హేమలత, పుణ్యవతి శ్రీదేవి, రోజారాణి, సునీత, మంజుల, పద్మావతి, నసీం సుల్తానా, పద్మావతి, రాణి తదతరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# కేసముద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి

*కేసముద్రం, జూలై 4, ప్రభాతవార్త*



కేసముద్రం మండల కేంద్రంలో గురువారం సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా మండలశాఖ ఆధ్వర్యంలో సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కందాల రంగయ్య మాట్లాడుతూ భూస్వాముల దౌర్జన్యాలకు దాడులకు వ్యతిరేకంగా కొమురయ్య ప్రజా ఉద్యమాలను నిర్మించి సాయుధపోరాటాలు చేసారన్నారు. నూతన నిబంధనలతో ప్రభుత్వాలు అమలులోకి తెచ్చిన క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు ప్రజలు సిద్దం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల రాంప్రసాద్, స్వామి, రమేష్, సిద్దార్థ, సందీప్ పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య

*వరంగల్, జూలై 4 ప్రభాతవార్త :*

అప్పుపత్రాలు రాయించుకున్నందుకు ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వరంగల్ రంగశాయిపేటలో నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాల ప్రకారం.. రంగశాయిపేటకు చెందిన వనంరాజుకుమార్ కొందరు వ్యక్తుల టార్చర్‌తో తాను చనిపోతున్నట్లు డైరీలో రాసినట్లు సమాచారం. కొందరు వ్యక్తులు బలవంతంగా డబ్బులు వసూలు చేసుకోవడమే కాకుండా అప్పుపత్రాలు రాయించుకున్నారని అందుకే తాను చనిపోతున్నట్లు డైరీలో పేర్కొన్నట్లు తెలిసింది. ఒక ఇద్దరు వ్యక్తులకు తప్ప తాను ఎవరికీ బాకీ లేనని, వారికి కూడా తన అకౌంట్‌లోని డబ్బులు ఇవ్వగలరని డైరీలో ఉన్నట్లు సమాచారం. కాగా ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు తన మృతదేహాన్ని కెఎంసీకి అందచేయాలని డైరీలో పేర్కొన్నట్లు తెలిసింది. ఈవిషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పిడియస్ బియ్యం పట్టివేత

*చిన్నగూడూరు,జూలై4,ప్రభాతవార్త*

మండలంలోని మంగోలిగూడెం గ్రామంలో రేషన్ దుకాణం నుండి గురువారం అక్రమంగా తరలిస్తున్న 5క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పట్టుకొని సీజ్‌చేసినట్లు ఎస్సై ఝాన్సీ తెలిపారు. అక్రమంగా రేషన్‌బియ్యాన్ని కోళ్లఫారంకు తరలిస్తున్నా నేపథ్యంలో సంబందిత ఆటోను అదుపులోకి తీసుకొని కోళ్లఫారం యజమాని, ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

జిల్లా అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జడ్పి సీఈఓ విజయలక్ష్మి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు 5 సంవత్సరాలు పదవీకాలం దిగ్విజయంగ పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవి కాలం ముగిసిన సందర్భంగా జడ్పిటిసిలు, ఎంపీపీలను, కో ఆప్షన్ సభ్యులను జిల్ల కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గడ్ర సత్యనారాయణ రావు పుష్ప గుచ్చాలు, శాలువా, మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...జిల్లా అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఐదేళ్ల పదవీకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఎన్నో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని వారి సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, జిల్లా అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరుగడం సహజమని, ఓటేసి గెలిపించిన ప్రజలకు పదవిలో ఉన్న లేకున్నా ప్రజాసేవ చేయాలని జవాబుదారీతనంతో చేసిన అభివృద్ధిని, ప్రజలకు చేసిన సేవలను ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన ప్రజాప్రతినిధులు రాబోయే రోజుల్లో గొప్ప స్థానాలలో ఉంటారని తెలిపారు. గ్రామస్థాయిలో



ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయడమే పరమార్థంగ భావించినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. మీ పదవీకాలంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించారని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని, మనసు గెలవాలని అప్పుడే ప్రజల మదిలో పది కాలలు పాటు నిలిచిఉంటామని ఆయన పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి-రాకేష్ మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలోని పలు సమస్యలపై జిల్లా పరిషత్ సమావేశాలు నిర్వహించి అనేక తీర్మానాలు చేయడం జరిగిందని, జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించామని సహకరించిన జడ్పిటిసిలకు, ఎంపీపీలకు, కో ఆప్షన్ సభ్యులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, వైస్ చైర్పర్సన్ కల్లం శోభారాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపిపి, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషిచేయాలి

**మొదటి పేజి తరువాయి**

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు, బ్యాంకర్లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల సాధనకు సమిష్టిగా కలసి పనిచేయాలని సూచించారు. తద్వారా క్షేత్రస్థాయిలో సంబంధిత లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాలు, స్వశక్తి సంఘాల ఋణాల రికవరిలు సకాలంలో చేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి జిలీల్లా రుణాల లక్ష్యం 4581కోట్లు కాగా పంట రుణాల లక్ష్యం 1847కోట్లు అన్నారు. అనంతరం బ్యాంకర్ల వారిగా వివిధ శాఖల ద్వారా అందిస్తున్న రుణాల మంజూరు, లక్ష్యాల గురించి సమీక్షించారు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం అన్ని బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు పక్కగా ప్రణాళికలు చేయా



లన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణమూర్తి, నాబార్డ్ ఏజిఎం చంద్రశేఖర్, ఆర్‌బిఐ ప్రతినిధి డియోజిత్ భర్వ, డివిహెచ్‌వో మరియన్న, సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# దొడ్డికొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహ ఏర్పాటుకు హామీ**

**- జనగామలో రెండెకరాల స్థలం**

**-దొడ్డికొమురయ్య విగ్రహావిష్కరణ సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



దొడ్డికొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డికొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా కురుమసంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కంచెరాములు ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్‌రోడ్ కళ్లెం కమాన్ వద్ద దొడ్డికొమురయ్య నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంపీ చామల కిరణ్‌కుమార్, ఎమ్మెల్యేలు పల్లారాజేశ్వర్‌రెడ్డి, బీర్ల ఐలయ్యలతో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం సాయిరాం కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా పాత నల్గొండ జిల్లాలో ఉందని, నిజాంపాలనలో ఇబ్బందులు పడటం చూసిన దొడ్డికొమురయ్య చిన్నవయసులోనే పోరాటం చేశారన్నారు. వారి



ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తప్పకుండా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై దొడ్డికొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే జనగామలో రెండు ఎకరాల స్థలం ఏర్పాటు చేస్తామ న్నారు. దొడ్డికొమురయ్య ఆశయాలను కొన సాగించాలని కోరారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దొరల గడీల పాలనను తిప్పికొట్టిన వీరయోధుడు దొడ్డికొమురయ్య అన్నారు. సభలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలేరు, జనగామ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, పల్ల రాజేశ్వర్‌రెడ్డి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్య క్షురాలు విమలక్క, డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, జనగామ జిల్లా పట్టణ కురుమసంఘం నాయకులు, ప్రజాప్రతినిదులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు హాజరయ్యారు.



# ఇంటింటా ఇన్నోవేటర్ 2024 నూతన ఆవిష్కరణలకు దరఖాస్తు చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యాక్రమానికి సృజనాత్మకత కలిగిన నూతన అవిష్కరణలు రూపొందించిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆవిష్కరణలు తయారు చేసివుంటే, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌కు ఆవిష్కరణల పూర్తి వివరాలు పంపాలని, ఏదైనా సమస్యకు ఆవిష్కరణ ద్వారా పరిష్కారం కనుగొంటే వాటి పూర్తి వివరాలు 100 పదాలలో రాసి పంపాలని ఆయన సూచించారు. ఆవిష్కరణలకు సంబంధించిన అన్ని వివరాలు టిజిఐసి వాట్సాప్ నెంబర్‌కు ఆగస్టు3, 2024వ తేది వరకు 9100678543 పంపాలని అన్నారు. ఎంపిక చేసిన ఆవిష్కరణలు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే అవకాశం కల్పించబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ అందించబడే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణను వివరిస్తూ 100 పదాలు, ఆవిష్కరణ యొక్క ఫోటోలు (4), ఆవిష్కరణ వీడియో (2 నిమిషాలు) లాంటి వివరాలు పంపాలని ఆయన పేర్కొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,జూలై4,ప్రభాతవార్త*



భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. గురువారం సంబందిత పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం జూలై 1వ తేది నుండి అమల్లోకి వచ్చిందని తెలిపారు. కొత్తచట్టాలపై పౌరులకు మార్గనిర్ధేశం చేసేందుకు జిల్లా పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్‌పై సమగ్ర బుక్‌లెట్ ఉంటుందన్నారు. దర్యాప్తు అధికారులు ఒకేరకమైన విధానాలను పాటించేందుకు స్పష్టత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, ఏఆర్ డిఎస్పి విజయ్, ప్రతాప్, ఆర్.ఐ భాస్కర్, సాంబశివరావు, సోమ్లు, అనిల్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ములుగు, జూలై 4, ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అందరూ దారిద్ర్య రేఖకు దిగువనున్న వారే ఉంటారని, ఉపాధ్యాయులు ఓపికతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సారంగపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. పుస్తకాలు, స్కూల్ యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తరగతి గదులను, పాఠశాల ఆవరణను పరిశీలిస్తూ సమర్ధ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనతో పాటు పాఠశాలను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సర్వన్ కుమార్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, ఆర్.ఐ విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, జూలై 4, (ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. లింగగిరి గ్రామానికి చెందిన మంద నారాయణ అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వారి స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్, మాజీ సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, భద్రు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు ప్రభాకర్, రావు సోమయ్య, మంద వేణు, మల్లం వేణు, సప్పిడి నరేష్, ప్రభాకర్, అశోక్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలి

చెన్నారావుపేట, జూలై 4, (ప్రభాతవార్త



నీట్ పరీక్షలో జరిగిన సిబిసిఐడిచే విచారణ చేపట్టాలంటూ ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేయడం జరిగింది. గురువారం స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏఐఎఫ్‌డిఎస్(అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేయడం జరిగింది. అనంతరం ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మెగా డీఎస్సీని నిర్వహించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ మండల కన్వీనర్ పేరుక వంశీ, రాజు, రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలీలో అంత్యక్రియలు

నర్సంపేట, జూలై 4, (ప్రభాతవార్త



నిరుపేద కుటుంబానికి చెందిన మైన స్వామి భార్య మైన హరిక(31) క్యాన్సర్ వ్యాధితో గురువారం ఉస్మానియా ఆసుపత్రిలో మృతి చెందారు. నర్సంపేట పట్టణంలో ఇల్లులేక కిరాయికి ఉంటున్న వారు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట రోడ్డు హిందూ స్మశాన వాటికలోని నూతనంగా నిర్మించబడిన ఆఖరి మజిలీ ఆవశ కేంద్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలైన మైన హరికకు భర్త స్వామి ఒక పాప, ఒక బాబులు ఉన్నారు. ఈసందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినికిషన్, గంగపుత్ర నర్సంపేట పట్టణ, ముత్తోజిపేట గంగపుత్ర సంఘం నాయకులు మైనహరిక మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గంగపుత్ర బాల్యమిత్రులు హార్దికసాయం, వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో అంత్యక్రియలు నిర్వహించారు.

# వైస్ఎంపిపికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్


నెక్కొండ, జూలై 4, (ప్రభాతవార్త



అలంకానిపేట గ్రామపంచాయతీ కార్యదర్శి మధు ఏర్పాటు చేసిన పదవీ విరమణ వీడ్కోల సమావేశం నెక్కొండ మండల వైస్ ఎంపిపి కర్నూరావు శ్రీనివాస్ వీడ్కోల సమావేశంలో గ్రామ ప్రజాలు పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే బాధ్యం కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి పదవులు అక్కర్లేదని ప్రజల మధ్యలో ఉంటూ వారికి కావలసిన సేవలు అందించవచ్చు అంటూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, బిజెపి పార్టీ అధ్యక్షులు నీలం ఎలేందర్, ఎర్ల సురేందర్, కాపు సంఘం అధ్యక్షులు మాదాసు సదానందం, వివిధ శాఖల సంబంధించిన అధికారులు, వివిధ యూత్ సంఘాలు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట స్పెషల్ ఆఫీసర్‌గా భాగ్యలక్ష్మి

నర్సంపేట, జూలై 4, (ప్రభాతవార్త



నర్సంపేట మండల ప్రత్యేకాధికారిగా పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి నర్సంపేట స్పెషల్ ఆఫీసర్‌గా ప్రభుత్వ అధికారులు ఉత్తర్వులు జారీచేయడంతో బాధ్యతలు స్వీకరించారు.

# మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ బాలకృష్ణ

చెన్నారావుపేట, జూలై 4, (ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల ప్రత్యేక అధికారిగా పశుసంవర్ధక శాఖ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఎం.బాలకృష్ణ నియమితులయ్యారు. ప్రస్తుతం ఎంపిపిల పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణను మండలానికి నియమితులయ్యారు. కాగా మండల ప్రత్యేక అధికారి నియమించబడి కార్యాలయానికి చేరుకున్న అధికారిని ఇంచార్జి ఎంపిడివో జి.దయాకర్, ఎంపివో శ్రీధర్‌రాజు, ఏపీఎం అరుణ, కార్యాలయ సిబ్బంది రజిత, సమ్మయ్య, సందీప్, పంచాయతీ కార్యదర్శులు కలిసి స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

చిన్నగూడూరు,జూలై4,(ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం మండలంలో ప్రశాంతంగా కొనసాగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీలో వేలమంది విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ ఎన్‌టిఏ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలన్నారు. వెంటనే జాబ్‌క్యాలెండర్‌ను రిలీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోశాధికారి జ్యోతిబసు, నరేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

# లయన్స్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలి

## -శాసనమండలి ఉపాధ్యక్షుడు బండ ప్రకాశ్

హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 4 (ప్రభాతవార్త :




సమాజంలో అవసరార్థులకు పట్టణ ప్రాంతాల్లోని లయన్స్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు తాము పొందిన లాభాల్లో సీఎస్ఆర్ కింద అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తాయని, ఆ కార్యక్రమాలలో ప్రభుత్వాలు అంతర్జాతీయ లయన్స్‌క్లబ్ లాంటి సంస్థల సహకారం తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం శాయంపేట లయన్స్‌భవన్ సమావేశ మందిరంలో లయన్ చొప్పరి సోమయ్య అధ్యక్షతన జరిగిన లయన్స్‌క్లబ్ ఆఫ్ ఫౌజండ్ పిల్లర్స్ 27వ కార్యవర్గ పదవీ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు చిన్ననాటినుంచి సామాజిక కార్యక్రమాలపై ఆసక్తి ఉండేదని, స్వచ్ఛందంగా సామాజిక సేవ చేసిన వారికి సంఘంలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. వేర్వేరు స్వచ్ఛంద సంస్థల పేరుతో ప్రభుత్వ సాయంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా తగిన ఫలితాలు రావడంలేదని, లయన్స్‌క్లబ్ లాంటి సంస్థలకు ప్రభుత్వం సీఎస్ఆర్ నిధులచే చేపట్టే కార్యక్రమాలు అప్పగించాలని, ఈ విషయాలన్ని రాజ్యసభలో ప్రస్తావించినట్లు వివరించారు. లయన్స్‌క్లబ్ ఫౌజండ్ పిల్లర్స్ ప్రస్తుతం అధ్యక్షుడితో సహా అనేక మందితో వ్యక్తిగత పరిచయాల పట్ల ఆనందం వ్యక్తంచేశారు. సభ అధ్యక్షులు చొప్పరి ఓమయ్య, జిల్లా గవర్నర్ సూచల మేరకు అత్యుత్తమ సంస్థగా పేరు సంపాదించే దిశగా కృషిచేస్తామని తెలిపారు. అనంతరం కార్యదర్శిగా వెంకన్న, కోశాధికారిగా రవితోపాటు వివిధ విభాగాలకు నియామకమైన లయన్ సభ్యులు పదవీప్రమాణం చేశారు. జిల్లా గవర్నర్ లయన్ వెంకటరెడ్డి, ఉపగవర్నర్లు చంద్రశేఖర్, ఆర్యా, నరహరి, సుధాకర్‌రెడ్డి పూర్వ గవర్నర్లు డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ రాజేందర్‌రెడ్డి, కన్నాపరుశరాములు, పొట్లపల్లి శ్రీనివాస్, ముచ్చారాజిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, పోలీస్ అధికారి శివరామయ్య, డా. శ్రీకాంత్, సీనియర్ లయన్స్ పి.వి.మదన్‌మోహన్, నరేందర్, చంద్రశేఖర్, అంజిరెడ్డి, పాముశ్రీను, రణధీర్‌రెడ్డి, నవీన్, దయాకర్‌రావు, గుజ్జారి రమేష్, వామన్‌రావు సమక్షంలో జిల్లా ఉపగవర్నర్ 2 పదవికి ఎంపికైన ఫౌజండ్ పిల్లర్స్‌కు చెందిన నరహరి సుధాకర్ దంపతులను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కార్యవర్గానికి ఎంపికైన పెండెం వేణుమాధవ్, జాతీయస్థాయి సంస్థలలో భాగస్వామ్యం అయిన ఫౌజండ్ పిల్లర్స్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, కార్యదర్శి పోస్టల్ వెంకన్న, కోశాధికారి రవికుమార్ ఘన సత్కారం పొందగా, కార్యక్రమాన్ని వేణుమాధవ్, నరేందర్ సమన్వయ పరిచారు.

# చౌరస్తాలో పోలీసుల వాహనాల తనిఖీలు

జనగామ టౌన్, జూలై 4 (ప్రభాతవార్త :

జనగామ చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చౌరస్తాలో ఎస్ఐ తిరుపతి పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ కొత్తచట్టం ప్రకారం వాహనదారులు అన్నివిధాలైన లైసెన్స్‌లు తమవద్ద ఉంచుకోవాలని, అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్‌లేకుండా డ్రైవింగ్ చేసేవారిపట్ల, అతివేగం, మద్యంతాగి డ్రైవింగ్ చేయడం, వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్లను ఉపయోగించడం, అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇచ్చినా వారిపట్ల చట్టప్రకారం కఠినచర్యలతోపాటు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు

పర్వతగిరి, జూలై 4, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు మెడికెట్టి రాములు మాజీ జడ్పిటిసి మోటాబోతుల మనోజ్ కుమార్ పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ సమక్షంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అరటిపండ్లు పంపిణీ మరియు నర్సతాల శివాలయంలో మహా అన్నదానం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలిపారు.అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేసి చరిత్రలో నిలిచిపోయిన నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు అని అన్నారు.మచ్చలేని నాయకుడు ప్రజలంటే ప్రాణమిచ్చే నాయకుడిగా జన బంధు బిరుదు పొంది ఎన్నో సేవలు చేసిన వ్యక్తి దయాకర్ రావు అన్నారు.వారు ఆయురారోగ్యాలతో మరెన్నో పదవులు పొందాలని మనస్ఫూర్తిగా భగవంతున్ని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ గొనె సంపత్, మట్టపల్లి మాధవరావు, ఆముదగాని రాజు యాదవ్, వడ్లకొండ మాజీ సర్పంచ్, ఎర్రుల శ్రీనివాస్ సోమారం మాజీ సర్పంచ్, గంధం బాల రాజు మాజీ చౌటపల్లి సొసైటీ చైర్మన్, కరిమిళ్ల దుర్గారావు. దేవేందర్, ఏకాంతం, శ్రీనివాస్, భాస్కర్, శ్యామ్, జనార్ధన్, రామలింగం, అశోక్ రెడ్డి, రతన్, బాబు, వెంకటేశ్వర్లు, భిక్షపతి, కిష్టయ్య, శ్రీకాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌ను రాష్ట్రంలోనే ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:




వరంగల్‌ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం ములుగు రోడ్డులో ఉన్న లాల్‌బహదూర్ కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాలలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావులకు నిలయమని అన్నారు. శ్రీధర్‌బాబు ముందుగా కళాశాలలో ఉన్న లాల్‌బహదూర్ శాస్త్రీ విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి పూలమాల వేశారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్వర్ణోత్సవం ముగింపు వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్బీ కళాశాలను స్కూల్ ఆఫ్ ఎక్సెల్స్‌కు ఎంపిక చేస్తామన్నారు. ఎల్బీ కళాశాల విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ 50 సంవత్సరాలు పూర్త చేసుకుందని ఇంకో 50 సంవత్సరాల పాటు విద్య అందిస్తుందని అన్నారు. ఈ కళాశాల నుంచి ఎందరో ఉన్నత విద్యను అభ్యాసించి ఉన్నత స్థానాల్లో ఇతర దేశాల్లో స్థిరపడ్డారని అన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాబట్టి విద్యకు కావలసిన అన్ని రకాల ప్రోత్సాహం సీఎం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పరంగా రాబోయే కాలంలో ఎల్బీ కళాశాల లాంటి అనేక కళాశాలలు స్థాపించి విద్యార్థులకు మంచి బోధన అందిస్తామని అన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యంతో చదివి మన జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, ఎల్బీ కళాశాల చైర్మన్ కే.నిరంజన్, సెక్రటరి కరస్పాండెంట్ ఈరాజేంద్రకుమార్, జాయింట్ సెక్రటరీ రమేష్, ట్రెజరర్ ఆనంద్‌కుమార్‌బొల్లా పాల్గొన్నారు.

# కురవి స్పెషల్ ఆఫీసర్‌గా నర్సింహస్వామి

కురవి,జూలై4,ప్రభాతవార్త



ఈ నెల 3తో ఎంపిపి పదవి పూర్తి కావడంతో కురవి మండల ప్రత్యేక అధికారిగా డిసిబిడివో జిల్లా అధికారి ఎం.నర్సింహస్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మండల ప్రాదేశిక సభ్యులు వీడ్కోలు సమావేశం

## -ప్రజా సమస్యలపై పోరాడితేనే పదవులు: మంత్రి పొన్నం

## -పదవులకే వీడ్కోలు, ప్రజాసేవకు కాదు: జడ్పీ చైర్మన్ సుధీర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రాదేశిక సభ్యుల వీడ్కోలు సమావేశం జరిగింది. గురువారం ఎంపీపీ జక్కుల అనిత రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, జడ్పీ చైర్మన్ సుధీర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిరంతర ప్రజా సమస్యలపై పోరాడితేనే భవిష్యత్తుక పదవులు వస్తాయని అన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. పదవులకే వీడ్కోలు కానీ ప్రజాసేవకు కాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు పదవులు లేకపోయినా ప్రజల్లోనే ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు. గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు మండల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి మండల అభివృద్ధికి పాటుపడ్డారని ఎంపీటీసీలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమలరావు, ఆర్డీఓ, మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎమ్మార్వో, జెడ్పీటీసీ వంగ రవి, వైస్ ఎంపీపీ ఏఱా, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మండల సురేందర్, కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫుద్దీన్, ముల్కనూర్ ఎంపీటీసీ అప్పని పద్మ, భిక్షపతి, బొల్లంపల్లి రమేష్ తదితర జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

# రైతు ఆదాయం రెట్టింపు కృషి చేయాలి: సీపీఐ

## -ఆగస్టు 7న జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



రైతుల ఆదాయం రెట్టింపుకై కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆగస్టు 7న ముల్కనూర్‌లో జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని, సీపీఐ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగుల రామచంద్రరెడ్డి, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, కొట్టపాక రవి, మంచాలు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీల పదవి విరమణకి రావడం అదృష్టంగా భావిస్తున్నా: మంత్రి పొన్నం

## -అంబేద్కర్ ఆశయ సాధన కోసం

## రాజకీయంలోకి వచ్చా: మాజీ ఎంపీపీ మేకల స్వప్న

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ఎంపీడీవో విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీల పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ.. పదవి విరమణ అనేది ప్రభుత్వ కార్యాలయంలో కాకుండా ప్రభుత్వ అధికారులతో ఉంటుందని, ఎల్కతుర్తి మండలంలో ఎంపీటీసీల విధివిధానంతో పాటు ఎంపీపీ మేకల స్వప్నను మంత్రి పొన్నం కొనియాడారు. అలాగే జెడ్పిటీసీకి ఎన్నికైన మారేపల్లి సుధీర్ కుమార్ అంచల్ అంచలగా ఎదిగి నేడు జిల్లా పరిషత్‌కు చైర్మనన అవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ శాలువాతో సత్కరించి ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు పలికారు. వారితో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎంపీటీసీలు గొర్రె ఆదం రజిని వెంకన్న, యశోద రాజేశ్వరరావు, కడారి రాజు, బొంకురి రజిత, చెవుల కొమరయ్య భవాని తంగడ నగేష్, ఇంద్రసేనారెడ్డి, బోద అనుష, స్వరూప తదితరులు సత్కరించి ఘనంగా పదవీరన్న ఏర్పాటు చేశారు. ప్రభుత్వ అధికారులతో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఆర్ఓ రంజిత్ కుమార్ తదితర ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# రైతు బంధుపై అభిప్రాయ సమావేశం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ కోపరేటివ్ మార్కెటింగ్ బ్యాంక్‌లో సమావేశం జరిగింది. గురువారం ముల్కనూర్‌లోని ఎంసీఆర్‌సి ప్రధాన కార్యాలయంలో రైతుబంధు అభిప్రాయ సమావేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, ఎంసీఆర్‌సి అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రైతులు పాల్గొని రైతుబంధు పథకం 10 ఎకరాల సాగు భూమికి చెల్లించాలని, ఇన్కమ్ టాక్స్ చెల్లించే రైతులకు అసైన్డ్ భూమి కలిగి ఉన్న రైతులకు రైతుబంధు పథకం వర్తింపజేయాలని రైతులు అభిప్రాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అబ్బాల్ పాషా, మోడల్ ఆఫీసర్ మనోహర్, సంఘం జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదామ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో మరణించిన కుటుంబాలను, గాయపడిన కుటుంబాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జిలుగుల గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన టువంటి కక్కెర్ల శ్రీనివాస్, వారి కుమారుడు అఖిల్, రావుల బుచ్చయ్య వారి కుమారుడు రావుల రాజయ్య గాయపడి దీనస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగత ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. వారితోపాటు సారపు సంపత్ వారి కుమారుడిని పరామర్శించి అన్ని వేళలా ఆదుకుంటమాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ఏఐసీసీ మెంబర్ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్, మాజీ సర్పంచ్ రావుల రమేష్, గౌడ సంఘం అధ్యక్షులు రావుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్‌లు ప్రజలతో సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి ఎస్‌కే.సలీమా గురువారం సాయంత్రం పరిశీలించారు. సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్‌లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ పోలీసుల్లో భాగంగా ప్రజలతో సత్సంబంధాలు నెరవేరుస్తూ, నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. సామాజిక సేవలో భాగంగా, ప్రజలతో మమేకం కావాలని సూచించారు. రైతులకు నకిలీ విత్తనాల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు, గంజాయి వాటిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. ఆమె వెంట కాజీపేట ఏసీపీ తిరుమల్, ఎల్కతుర్తి పోలీస్ సిబ్బంది ఉన్నారు.